



పేజీలు : 08, వెల : రూ.4/-

తెలుగు

# జనశక్తి

Published From Adilabad, Hyderabad, Khammam, Karimnagar, MahabubNagar, Medak, Nalgonda, Nizamabad, Rangareddy, Kamareddy, Waranagal

హైదరాబాద్ శనివారం 24-08-2024 సంపుటి : 01 సంచిక : 221



విలేఖరులు కావలెను.

తెలుగు జనశక్తి

సామాజిక స్పృహతో, అవినీతి అక్రమాలను వెలికితీసే ధైర్యం,
ప్రజాసమస్యలను నిర్భయంగా రాసే వారికి
తెలుగుజనశక్తి దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజక వర్గాల వారిగా ఆర్సి ఇన్‌చార్జిలు,
మండలాల వారిగా రిపోర్టర్‌లు కావలెను.

సెల్: 6302660543/9550501033


# హస్తినలో మేథోమధనం

ఢిల్లీ: తెలంగాణ పీసీసీ నూతన అధ్యక్షుడి నియామకం, మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవులపై ఢిల్లీలో ఏఐసీసీ పెద్దలతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు జరుపుతున్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ శుక్రవారం జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ మీటింగ్‌లో ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్, జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల చీఫ్ దీపా దాస్ మున్షీ చర్చలు జరుపుతున్నారు.

కాగా, ఈ సమావేశంలోనే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై చర్చించారు.

- ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ భేటీ
- పీసీసీ చీఫ్ ఎవరైతే బాగుంటుంది
- సోనియా గాంధీ, రాహుల్, ఖర్గేతో చర్చలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి ఉత్తమ్ అక్కడే
- మంత్రివర్గ విస్తరణ అంశంపై మంతనాలు
- నామినేటెడ్ పదవులపై నేడు స్పష్టత



బీసీ వర్గాలకు పదవి ఇవ్వాలనే యోచనలో కాంగ్రెస్ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది–ఫైబర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్–3లో చేర్చాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర టెలికం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్నరేవంత్ సహచర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలసి నేడు సింధియాను ఆయన కార్యాలయంలో కలిశారు..తెలంగాణ ప్రాంతంలోని గ్రామాలు, మండలాలకు టీ ఫైబర్ నెట్ వర్క్ కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్రమంత్రికి రేవంత్ తెలిపారు. 65 వేల ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల ఇళ్లకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.. ఈ నేపథ్యంలోనే టి ఫైబర్ ప్రాజెక్ట్ ను బారత్ నెట్ ఫేజ్ 3 లో చేర్చాలని కోరుతూ డిపిఆర్ ను కేంద్ర మంత్రికి సమర్పించారు.. దీనిని ఆమోదించాలని కోరారు.. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అవకాశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. %అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గ్రామాలు, మండలాలకు నెట్‌వర్క్ కల్పించడమే టీ ఫైబర్ లక్ష్యమన్నారు. 65 వేల ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల ఇళ్లకు ఇంటర్నెట్

మిగతా 2లో

## భారత్ ఎప్పుడూ

# తటస్థ దేశం కాదు...

- ప్రధాని మోదీ
- ఉక్రెయిన్ లో పర్యటిస్తున్న ప్రధాని మోదీ
- కీవ్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో చర్చలు
- తాము యుద్ధానికి దూరంగా ఉంటామని మోదీ ఉద్ఘాటన
- యుద్ధానికి దూరంగా ఉండడం అంటే తటస్థ వైఖరి కాదని స్పష్టీకరణ



ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రష్యా–ఉక్రెయిన్ సంక్షోభంలో భారత్ తటస్థంగా ఉందంటూ తరచుగా వినిపిస్తున్న వాదనలను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ సమక్షంలో మోదీ మాట్లాడుతూ... భారత్ ఎప్పుడూ తటస్థంగా ఉండాలనుకోదని, భారత్ ఎల్లప్పుడూ శాంతి వైపే ఉంటుందని స్పష్టం చేశారు. యుద్ధానికి దూరంగా ఉండాలన్న దృఢనిశ్చయంతో తాము ఈ మార్గాన్ని ఎంచుకున్నామని ఉద్ఘాటించారు.యుద్ధానికి దూరంగా ఉండడం అంటే తటస్థ మార్గాన్ని ఎంచుకున్నట్టు కాదని, మొదటి రోజు నుంచే శాంతి స్థాపన దిశగా బలంగా నిలబడ్డామని మోదీ పేర్కొన్నారు. దౌత్య మార్గాల్లో సంప్రదింపులు, చర్చల ద్వారానే శాంతి సాకారం అవుతుందన్న వాదనకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని, ఈ ప్రాంతంలో తిరిగి శాంతి నెలకొల్పేందుకు అవసరమైన అన్ని చర్యలకు తమ సహకారం ఉంటుందని అన్నారు. "నేను వచ్చింది బుద్ధ భగవానుడు, మహాత్మా గాంధీ నడయాడిన గడ్డ నుంచి. యుద్ధం అనే అంశానికి మా వద్ద తావు లేదు. ఇవాళ నేను ఇక్కడికి వచ్చింది కూడా శాంతి సందేశంతోనే" అని మోదీ స్పష్టం చేశారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లారు.

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీతో కలిసి రాజధాని కీవ్ లో వివిధ ప్రాంతాలను సందర్శించారు. రష్యా దాడుల్లో మరణించిన ఉక్రెయిన్ ప్రజల స్మారక చిహ్నం వద్ద జెలెన్ స్కీతో కలిసి నివాళులు అర్పించారు. తన పర్యటన సందర్భంగా మోదీ... జెలెన్ స్కీని ఆప్యాయంగా హత్తుకున్నారు. యుద్ధంలో జరిగిన నష్టం తాలూకు ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించి, బాధను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జెలెన్ స్కీ భుజంపై ఆత్మీయంగా చెయ్యేసి, తామున్నామన్న భరోసా ఇచ్చేందుకు ప్రయత్నించారు. దీనికి సంబంధించి మోదీ ట్వీట్ చేశారు. ఈ యుద్ధం పిల్లల పాలిట వినాశకరం అని పేర్కొన్నారు. ప్రాణాలు కోల్పోయిన చిన్నారుల కుటుంబాల పరిస్థితిని తలచుకుంటే హృదయం ద్రవించిపోతోందని వివరించారు. ఈ కష్టాలను అధిగమించే ధైర్యం వారికి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## బయట కాపలాగా ఎవరు ఉన్నారు?:

# డాక్టర్ హత్యాచార కేసులో సిబిఐ ఆరా




కోల్‌కత: ఆర్‌జి కార్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో పోస్టు గ్రాడ్యుయేట్ ట్రెయినీ డాక్టర్ హత్యాచార కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐ ఈ దారుణం వెనుక ఒకరికన్నా ఎక్కువ మంది నిందితులు ఉండే అవకాశం ఉందని అనుమానిస్తోంది. ట్రెయినీ డాక్టర్ హత్యాచారం జరిగిన వైద్య కళాశాల ప్రాంగణంలోని సెమినార్ హాలులోని లుపుకు గొళ్లెం విరిగిపోయి ఉండడంతో సిబిఐ అనుమానాలకు బలం చేకూరుతోంది. గొళ్లెం విరిగిపోయిన హాలులో ఎటువంటి ఆటంకం లేకుండా నేరం ఎలా జరిగి ఉండవచ్చన్న కోణంపై సిబిఐ దృష్టి సారించింది.లోపల నేరం జరుగుతున్న సమయంలో హాలు బయట ఎవరైనా కాపలాగా ఉన్నారా అన్న విషయాన్ని కనుగొనేందుకు సిబిఐ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ట్రెయినీ డాక్టర్ చిత్రహింసలకు గురవుతున్నప్పటికీ సెమినార్ హాలు వెలుపలకు ఆర్తనాదాలు ఏవీ ఎందుకు వినపడలేదని సిబిఐ అధికారులు

మిగతా 2లో

# విద్యార్థినిపై స్కూలు బస్సు డ్రైవర్ అత్యాచారం

2

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు

# నిర్వహించాలి : మంత్రి పొన్నం

ఎఏరోడ్డు భద్రతపై అవగాహక కలిగించే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సచివాలయంలో శుక్రవారం రహదారి భద్రత–సుప్రీంకోర్టు కమిటీ తీసుకున్న నిర్ణయాల అమలుపై కమిషనర్ ఇలాంబరితి ఆధ్వక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ 2023లో రాష్ట్రంలో 22,903 ప్రమాదాలు జరిగాయని, వాటిలో 7,186 ప్రాణాంతక ప్రమాదాలు, 2,476 తీవ్ర గాయాలు, 10,404 చిన్న గాయాలు, 2,747 సాధారణ గాయాలు అయ్యాయని వివరించారు.ోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అన్ని శాఖల సమన్వయం అవసరమన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించామని, అక్కడ ప్రమాదాలు జరుగకుండా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు.రోడ్డు ప్రమాదాయాలను రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్యను అంబులెన్స్, అధికారుల మధ్య సమన్వయంతోనే తగ్గించవచ్చని




మిగతా 2లో

# పాతబస్తీ మెట్రో పనులు పరుగులు

- ఎంజీబిఎస్, చాంద్రాయణగుట్టల మధ్య మెట్రోరైల్ భూసేకరణ వేగవంతం 7.5 కిలోమీటర్ల నిడివిలో రోడ్డు విస్తరణ,
- స్టేషన్ల నిర్మాణాల కోసం 1,200 ఆస్తులపై ఎఫెక్ట్
- ఇప్పటికే 400 ఆస్తులకు భూసేకరణ
- నోటిఫికేషన్‌లు జారీ చేశాం: మెట్రోరైల్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్: ఎంజీబిఎస్, చాంద్రాయణగుట్టల మధ్య పాత నగరం మెట్రో రైల్ భూసేకరణ కార్యక్రమం వేగవంతం చేస్తున్నట్టు హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఎంఏఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి

మిగతా 2లో



# దమ్ముంటే... ఊళ్ళల్లోకి రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా రావాలి



హైదరాబాద్: రైతు రుణమాఫీపై రేవంత్ రెడ్డి బండారం బయటపెడుతున్నందుకు ఇద్దరు మహిళా జర్నలిస్టులపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. "నేను ముఖ్యమంత్రిని అడుగుతున్నాను. నీ భాషలో చెప్పాలంటే దమ్ముంటే... మగాడివైతే ఊళ్ళల్లోకి రా... సెక్యూరిటీ లేకుండా రా. పోలీసు బలగాలను, బ్యాంకు అధికారులను, వ్యవసాయ అధికారులు అడ్డం పెట్టుకొని కాదు... మేం కూడా వస్తాం.. నువ్వు కూడా రా. ఏ ఊరుకు పోదామో పోదాం... ఎక్కడ కూడా చారాణ రుణమాఫీ కాలేదు. ఎక్కడ కూడా రుణమాఫీ పూర్తి కాలేదు. ఈరోజు రైతులు భగభగ మండుతున్నారు. కాంగ్రెస్ నేతలు ఊళ్లలోకి వస్తే తరిమికొట్టాలని చూస్తున్నారు" అన్నారు.ప్రజలను అడ్డుకోవడంలో తప్పు పోలీసులది కాదన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికార గణం చెప్పింది వారు చేస్తారన్నారు. ఈ తప్పంతా ముఖ్యమంత్రిది... పరిపాలించే సత్తా లేని సన్నాసి రేవంత్ రెడ్డిది అని మండిపడ్డారు. పోలీసులు కూడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని విజ్ఞప్తి చేశారు. అధికారం ఎవడబ్బ సొత్తు కాదన్నారు.తిరుమలగిరిలో బీఆర్ఎస్ నేతలు, రైతులపై, కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులపై దాడి జరిగిందని, దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కేటీఆర్ తెలంగాణ డీజీపీని కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ పార్టీ... రైతులను మోసం చేస్తోందని, దీనిని నిరసిస్తూ తెలంగాణవ్యాప్తంగా తమ పార్టీ నిరసనలు చేపట్టిందని కేటీఆర్ వెల్లడించారు. తిరుమలగిరిలో పార్టీ కేడర్‌తో కలిసి గాదరి కిశోర్ శాంతియుతంగా

మిగతా 2లో

# హాస్టినలో మేధోమథనం

సౌకర్యం కల్పిస్తామన్నారు."పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం. నెలకు రూ.300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ- ఎడ్యుకేషన్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం. టీ-ఫైబర్ అమలుకు ఎన్ఎఫ్ఓఎన్ సహకారం అవసరం. భారత్ నెట్ పథకాన్ని టీ-ఫైబర్‌కు వర్తింపజేయాలి. టీ-ఫైబర్‌కు రూ.1,779 కోట్ల వడ్డీ లేని రుణం ఇవ్వాలి" అని.కేంద్రాన్ని కోరామని సీఎం చేప్పారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో మరో కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక మిషన్ చేపట్టింది..స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ(స్పీడ్) పేరుతో కొత్త కార్యాచరణ రూపొందించింది. తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 19ప్రాజెక్టులు, పనులను స్పీడ్ పరిధిలోకి తెచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిని స్వయంగా పర్యవేక్షిస్తారు. పనుల తీరు, పురోగతిపై సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు.%ఈ పనులన్నింటినీ నిర్ణీత వ్యవధిలో సమర్థవంతంగా పూర్తి చేయాలనేది స్పీడ్ ప్రధాన లక్ష్యం. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రామాణికమైన మౌలిక సదుపాయాల కల్పనలో వివిధ విభాగాల మధ్య ఉన్న అడ్డంకులు, అవరోధాలు అధిగమించేందుకు స్పీడ్ ప్రత్యేక చొరవ తీసుకోనుంది..స్పీడ్ కింద చేర్చిన పనుల పురోగతిపై సీఎం రేవంత్ రెడ్డి నెలకోసారి సమీక్ష నిర్వహిస్తారు. దీని వల్ల ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా నేరుగా ముఖ్యమంత్రి స్థాయిలో అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు వీలుంటుంది. పట్టణాలు సహా అన్ని ప్రాంతాల్లోని అభివృద్ధి పనులపై స్పీడ్ దృష్టి కేంద్రీకరిస్తుంది. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ఆయా విభాగాలు ప్రత్యేక విధానం అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

క్రమం తప్పకుండా పనితీరు సమీక్షించుకుని పర్యవేక్షణకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.ఈ కార్యక్రమంలో భాగంగా తమ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, పనులపై సంబంధిత విభాగాలు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తాయి. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా ప్రణాళిక విభాగం ఆన్ లైన్ పోర్టల్ రూపొందిస్తుంది. ఏ రోజుకు ఎంత పని జరిగిందనే అప్ డేట్ డేటాను అందులో పొందుపరచాలి. ఏ గడువులోగా ఎంత పని జరుగుతుందనే నిర్ణీత కాల వ్యవధిని ఆయా విభాగాలు ఆన్ పైన పోర్టల్లో అప్డేట్ చేయాలి. ఎప్పటివరకు ఏఏ పనులు పూర్తవుతాయనే అంచనాలను సైతం పోర్టల్‌లో ఉంచాలి.

స్పీడ్ ప్రోగ్రామ్‌లోని 19 ప్రాజెక్టులు ఇవే..

-మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్-శాటిలైట్ టౌన్ల అభివృద్ధి -మెట్రో రైలు విస్తరణ-జీహెచ్ఎంసీ పునర్ వ్యవస్థీకరణ
-రీజినల్ రింగ్ రోడ్-హైదరాబాద్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు
-రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు
-ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం
-మహిళా శక్తి పథకం అమలు-జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణం
-రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్సులు
-అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సంస్థాగత అభివృద్ధి
-ఐటీఐలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు
కొత్త ఉస్మానియా హాస్పిటల్
5 కొత్త నర్సింగ్, 28 కొత్త పారా మెడికల్ కాలేజీలు
హెల్త్ టూరిజం ప్రమోషన్
ఎకో టూరిజం ప్రాజెక్టుల ప్రమోషన్
టెంపుల్ సర్క్యూట్స్ టూరిజం, యాంటీ డ్రగ్స్ స్ట్రాటజీ అమలు

# పాతబస్తీ మెట్రో పనులు పరుగులు

తెలిపారు. ఎంజీబీఎస్, చాంద్రాయణగుట్టల మధ్య 7.5 కిలోమీటర్ల నిడివిలో రోడ్డు విస్తరణ, స్టేషన్ల నిర్మాణానికి సంబంధించి 1,200 ఆస్తులపై ప్రభావం ఉంటుందని ఆయన తెలిపారు. ఇందుకు గాను ఇప్పటికే భూసేకరణ చట్టం 2013 క్రింద 400 ఆస్తులకు సంబంధించిన భూసేకరణ నోటిఫికేషన్లు జారీ చేశామని ఎండి వెల్లడించారు. తెలుగు, ఆంగ్ల, ఉర్దూ వార్తాపత్రికల్లో కూడా ఈ నోటిఫికేషన్‌లను ప్రచురించడం జరిగిందని ఆయన తెలిపారు. జిహెచ్ఎంసి మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగుల వెడల్పుతో రహదారి విస్తరణ జరుగుతుందని ఆయన చెప్పారు.అయితే స్టేషన్‌ల వద్ద మాత్రం 120 అడుగుల వెడల్పులో విస్తరణ జరుగుతుందన్నారు. దారుల్‌ఫిషా జంక్షన్ నుంచి శాలిబండ జంక్షన్ వరకు ప్రస్తుతం రహదారి వెడల్పు 50 అడుగుల నుంచి 60 అడుగుల వరకు, శాలిబండ జంక్షన్ నుంచి చాంద్రాయణ గుట్ట జంక్షన్ వరకు 80 అడుగుల వెడల్పు ఉందని ఎండి ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. అందువల్ల దారుల్‌ఫిషా, -శాలిబండల మధ్య చాలా ఆస్తుల విషయంలో ఒక్కొక్కటి 20 నుంచి 25 అడుగుల చొప్పున విస్తరణ చేయాల్సి ఉంటుందని, అలాగే శాలిబండ నుంచి చాంద్రాయణ గుట్టల మధ్య ఒక్కో ఆస్తి 10 అడుగుల వరకు విస్తరణ చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.స్టేషన్లు, వంపు అధికంగా ఉన్న ప్రాంతాల్లోని ఆస్తుల విషయంలో మాత్రం రహదారి విస్తరణ కాస్త ఎక్కువగా ఉంటుందన్నారు. సంప్రదాయంగా వస్తున్న సర్వే పద్ధతులతో పాటు 3డీలో వీక్షించే విధంగా లైడార్ డ్రోన్ సర్వే కూడా చేసినట్టు ఎండి ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. దీని వల్ల ప్రభావితం అయ్యే ఆస్తులతో పాటు చుట్టుపక్కల ఉన్న ఆస్తులను కూడా వీక్షించవచ్చని ఆయన అన్నారు. ప్రభావిత నిర్మాణాల విలువను అంచనా వేసేందుకు హెచ్ఏఎంఎల్ ఇంజనీర్లు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ మెట్రో మార్గం వెంబడి ఉండే 103 మతపరమైన, సున్నితమైన కట్టడాల పరిరక్షణ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఈ నిర్మాణాలను విలక్షణ ఇంజనీరింగ్ పద్ధతుల ద్వారా సంరక్షించేలా, పిల్లర్లు, స్టేషన్ల వద్ద జాగ్రత్తగా సర్దుబాటు చేస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని ఎండి తెలిపారు. ప్రభావిత ఆస్తులకు సంబంధించిన యజమానులు హెచ్ఏఎంఎల్ భూ సేకరణ అధికారి కార్యాలయం వద్ద నిర్దిష్ట గడువులోగా తమ అభ్యంతరాలు దాఖలు చేయవచ్చని, వివరాలు పొందవచ్చని ఆయన చెప్పారు. భూ సేకరణ చట్టం అనుసరించి చేపడుతున్న ఈ భూసేకరణ కార్యక్రమం ఎనిమిది నెలల్లో పూర్తి కావచ్చని ఎండి ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి : మంత్రి పొన్నం

కమిషనర్ ఇలాంబరితి పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి తీవ్రమైన రహదారి భద్రతా నేరాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అదే విధంగా చిన్న వయస్సు నుంచే రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ రహదారులపై పాదచారులు నడిచేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తే రద్దీగా ఉండే ప్రమాదాలని తగ్గించవచ్చని పలువురు అధికారులు పేర్కొన్నారు.ప్రతి నెల జిల్లాల్లో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలు భాగస్వామ్యంతో నిర్వహించాలని, రవాణా, పోలీసు, ఆర్అండ్‌బీ, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ విభాగాలు ప్రతినెలా జిల్లా రహదారి పురోగతిని సమీక్షించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, డీసీపీ ట్రాఫిక్ రాహుల్ హెగ్డే, జోయల్ డేవిస్, ఈఎన్సీ మోహన్ నాయక్, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ స్నేహ శభరీస్, జేటీసీ రమేష్, మమతా ప్రసాద్, డీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్‌లో బ్లాక్ స్పాట్స్, అత్యవసర సేవలు, రోడ్డు భద్రతా చట్టాల అమలు, ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, రోడ్డు ప్రమాదాలు,రెగ్యులర్ డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలపై చర్చించారు.ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్, అధికారుల సమన్వయం అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ కాన్ఫరెన్స్‌లో రవాణాశాఖ, ట్రాఫిక్, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమం,నేషనల్ హైవేస్ అథారిటీ- ఆఫ్ ఇండియా, రోడ్లుభవనాలశాఖ,జీహెచ్ఎంసీ కమిషనర్, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బయట కాపలాగా ఎవరు ఉన్నారు?:
# డాక్టర్ హత్యాచార కేసులో సిబిఐ ఆరా

విస్మయం చెందుతున్నారు. తలుపు పైన బోల్టు విరిగిపోయిందని, దాంతో తలుపును మూయడం సాధ్యం కాదని సిబిఐ అధికారి ఒకరు తెలిపారు.నేరం జరుగుతున్న సమయంలో ఇతరులు ఎవరూ లోపలకు రాకుండా బయట ఎవరైనా కాపలాగా ఉన్నారా అన్న విషయంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆగస్టు 9వ తేదీ తెల్లవారుజామున 2, 3 గంటల మధ్య ట్రెయినీ డాక్టర్ సెనేట్ హాలులోకి వచ్చినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఆయన చెప్పారు. ఆమె లోపల నిద్రిస్తుండగా మరో డ్యూటీ డాక్టర్ చూశారని కూడా అధికారి తెలిపారు. చాలా రోజులుగా తలుపు పనిచేయడం లేదన్న విషయం అక్కడి డాక్టర్లందరికీ తెలుసునని డాక్టర్లు, ఇంటర్న్‌లు, జూనియర్ డాక్టర్లను ప్రశ్నించినపుడు వెల్లడైందని ఆ అధికారి తెలిపారు. ఈ కారణంగా బాధితురాలు ఆ రాత్రి తలుపులు మూసి నిద్రించలేదని తేలుతోందని ఆయన చెప్పారు.ఇలా ఉండగా ఈ కేసుకు సంబంధించి ఆర్‌జి కార్ వైద్య కళాశాల, ఆసుపత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను సిబిఐ ప్రశ్నించడం శుక్రవారం కూడా కొనసాగింది. ఆయనకు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించడానికి సిబిఐ అధికారులు సమాయత్తం అవుతున్నారు. కాగా..నిందితుడు సంజయ్ రాయ్‌ను శుక్రవారం సిబిఐ కోర్టులో హాజరుపరచగా అతడికి 14 రోజుల జైలు కస్టడీని కోర్టు విధించింది. ఇదిలా ఉండగా ఆర్‌జి కార్ ఆసుపత్రిలో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తును సిట్ నుంచి సిబిఐకి అప్పగిస్తూ కలకత్తా హైకోర్టు శుక్రవారం ఆదేశాలు జారీచేసింది.ఆర్‌జి కార్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో హత్యాచారానికి గురైన 31 సంవత్సరాల పోస్టు గ్రాడ్యుయేట్ ట్రెయినీ డాక్టర్ సహచరులైన నలుగురు సహచరులకు లై డిటెక్టర్(పాలిగ్రాఫ్) పరీక్షను నిర్వహించనున్నట్లు సిబిఐ వర్గాలు వెల్లడించాయి. ఈ నలుగురిలో ఇద్దరు మొదటి సంవత్సరం పిజి ట్రెయినీలు కాగా, ఒకరు హౌస్ సర్జన్. మరొకరు ఇంటర్న్. ఈ నలుగురు పరస్పర విరుద్ధ వాంగ్మూలాలు ఇవ్వడంతో వీరికి లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించాలని సిబిఐ భఖువిస్తోంది. ఈ నలుగురు డాక్టర్లు నేరంలో పాల్గొన్నారని సిబిఐ అనుమానించడం లేదని, అయితే సాక్ష్యాలను చెరిపేయడంలో కాని లేదా కుట్రలో కాని వీరి పాత్రను నిర్ధారించుకోవాలని సిబిఐ భావిస్తోందని వర్గాలు తెలిపాయి. ట్రెయినీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగిన ముందు రోజు రాత్రి జరిగిన పరిణామాలను సిబిఐ అధికారులు వరుసగా పేర్చుకుంటూ నేరం జరిగిన తీరును కనుగొనే ప్రయత్నం చేస్తున్నారు.ట్రెయినీ డాక్టర్ మృతదేహం లభించిన మూడవ అంతస్తులోని సెమినార్ హాలులో ఆమె సహచర విద్యార్థులైన నలుగురు డాక్టర్లలో ఇద్దరి వేలిముద్రలు సిబిఐకి లభించాయి. ఆ రోజు రాత్రి హౌస్ సర్జన్ మొదటి అంతస్తు నుంచి మూడవ అంతస్తులోని సెమినార్ హాలులోకి వెళ్లడాన్ని అక్కడి సిసి టివి కెమెరా రికార్డు చేసింది. తెల్లవారుజామున 2.45 గంటలకు తాను మూడవ అంతస్తుకు వెళ్లానని హౌస్ సర్జన్ తెలిపాడని, మూడవ అంతస్తులో ఉన్న ఇంటర్న్ ఆ రోజు రాత్రి ట్రెయినీ డాక్టర్‌తో మాట్లాడాడని సిబిఐ గుర్తించింది. ముందు రోజు రాత్రి అర్ధరాత్రి ట్రెయినీ డాక్టర్ ఇద్దరు మొదటి సంవత్సరం పిజి ట్రెయినీలతో కలసి డిన్నర్ చేసినట్లు వర్గాలు తెలిపాయి.అనంతరం వారంతా సెమినార్ రూముకు వెళ్లి ఒలింపిక్స్‌లో నీరజ్ చోప్రా జావెలిన్ ఈవెంట్‌ను టీవీలో వీక్షించారు. తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఆ ఇద్దరు సహచరులు డ్యూటీ డాక్టర్లు విశ్రాంతి తీసుకునే గదిలోకి వెళ్లిపోయారు. ట్రెయినీ డాక్టర్ మాత్రం సెమినార్ హాలులోనే ఉండిపోయారు. తాను ఇంటర్న్‌ల రూములో ఉన్నట్లు ఇంటర్న్ తెలిపాడు. ఈ మూడు గదులు సెమినార్ హాలుకు సమీపంలో మూడవ అంతస్తులోనే ఉండడం గమనార్హం. మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు పిజి ట్రెయినీ డాక్టర్లలో ఒకరు తాము ముందు రోజు రాత్రి డిన్నర్ చేసిన ట్రెయినీ డాక్టర్‌ను చూసేందుకు వెళ్లాడు. కొంత దూరంలో చలన లేకుండా పడిఉన్న ఆమె మృతదేహాన్ని అతను చూశాడు. వెంటనే ఈ విషయాన్ని తన సహచరులకు, సీనియర్ డాక్టర్లకు తెలియచేశాడు. వారు వెంటనే ఆసుపత్రి అధికారులకు సమాచారం అందచేశారు. ఈ నలుగురు డాక్టర్లతోపాటు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించడానికి సిబిఐకి కోర్టు నుంచి అనుమతి లభించింది.

# దమ్ముంటే... ఊళ్ళల్లోకి
# రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా రావాలి

నిరసన చేపడుతుంటే... తాగిన మత్తులో అక్కడకు వచ్చిన కాంగ్రెస్ గూండాలు నిరసన శిబిరంపై సుతిలి బాంబులు వేసి, దాడులు చేసి, గుడ్లు, చెప్పులు, రాళ్లతో కొట్టి హింసకు తెగబడ్డారన్నారు.

అప్పుడే బీఆర్ఎస్ కార్యకర్తలు తిరగబడితే... కాంగ్రెస్ వారిలో ఒక్కరూ మిగిలి ఉండేవారు కాదన్నారు. కానీ ప్రజాస్వామ్యంలో హింస సమాధానం కాదని తమ వాళ్లు మౌనంగా ఉన్నారన్నారు. పోలీసులు కూడా కాంగ్రెస్ గూండాలకు వత్తాసు పలికారని ధ్వజమెత్తారు. ఇది రేవంత్ రెడ్డి అనే పిరికిపంద పాలనకు సంకేతమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే ప్రజల్లోకి వెళ్లి రైతులకు సమాధానం చెప్పలేని దమ్ములేని దద్దమ్మ ఈ ముఖ్యమంత్రి అన్నారు.ఋణమాఫీపై ఎక్కడికైనా వెళ్లి రైతులను అడిగేందుకు సిద్ధమని తాము ముఖ్యమంత్రికి సవాల్ విసిరామన్నారు. కొడంగల్ లేదా కొండెరెడ్డిపల్లి రైతులను కూడా అడుగుదామని తాము చెప్పామన్నారు. కానీ సిగ్గులేకుండా ఆయన ఇరవయ్యోసారి ఢిల్లీకి వెళ్లారని విమర్శించారు. సిగ్గులేకుండా... ఢిల్లీకి తొత్తుగా... ఢిల్లీకి గులాంగా మారారని ఆరోపించారు. ప్రజలు అవస్థల్లో ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో తిరగాల్సిన సీఎం, మంత్రులు... పోలీసులను, కిరాయిగూండాలను అడ్డుపెట్టుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.నిన్న సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన ఇద్దరు మహిళా జర్నలిస్ట్‌లు రైతు రుణమాఫీ గురించి అడుగుతుంటే అక్కడి కాంగ్రెస్ చిల్లరగాళ్లు, కిరాయిగూండాలు వారిపై దాడులు చేశారని మండిపడ్డారు. మహిళా జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా, అచ్చంపేట నియోజకవర్గం నుంచి కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ పోలీస్ స్టేషన్ వరకు వారిని వెంబడించారన్నారు. సినిమాల్లో చూపించినట్లుగా వారిని కార్లలో అనుసరించారని ధ్వజమెత్తారు. వారిపై దాడి చేసినంత పని చేశారని, ఇది సీఎం నికృష్ట మనస్తత్వానికి నిదర్శనంగా చెప్పవచ్చని అన్నారు. ఆ ఇద్దరు ఆడబిడ్డలు ఏం తప్పు చేశారో చెప్పాలని నిలదీశారు. వారిద్దరికి సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నీ బండారం వారు బయటపెట్టినందుకు వారిపై దాడులు చేశారా? అని ధ్వజమెత్తారు. దాడి చేయడమే కాకుండా... సోషల్ మీడియాలో రోత ప్రచారం చరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్ర యంత్రాంగమంతా ప్రజారోగ్య వ్యవస్థను గాలికొదిలేయడంతో జనం విషజ్వరాలతో మంచం పట్టే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజారోగ్యం పూర్తిగా పడకేసిందని అన్నారు.పారిశ్యుద్ధ నిర్వహణ పూర్తిగా దిగజారిపోయిందని, ఫలితంగా తీవ్రమైన దోమల బెడద కారణంగా డెంగీ సహా విజృంభిస్తున్న విష జ్వరాలతో జనం పరేషాన్ అవుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నా మీ ప్రభుత్వానికి కనిపించడంలేదా అని ప్రశ్నించారు.అధికారిక లెక్కల ప్రకారమే ఈ ఏడాదిలో దాదాపుగా 5,700 డెంగీ కేసులు నమోదయ్యాయని, కానీ అనధికారికంగా దీనికి పది రెట్లు ఎక్కువగా ఈ సంఖ్య ఉంటుందని తెలిపారు. డెంగీకి సరైన సమయంలో చికిత్స అందకపోవడం వల్ల ఒక్క డెంగీతోనే ఇటీవల దాదాపు 50 మంది చనిపోయారని, ఇందులో చిన్నపిల్లలు కూడా ఉండటం అత్యంత బాధాకరమన్నారు.అత్యంత ప్రాధాన్యమైన ప్రజా ఆరోగ్యం అంటే ఈ ముఖ్యమంత్రికి పట్టింపు లేదా కేటీఆర్ నిలదీశారు. పట్టించుకోవాల్సిన ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి రాజకీయ యాత్రలు చేయడం దారుణమని కేటీఆర్ అన్నారు. పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట వేస్తే సగం సమస్య పరిష్కారమవుతుందని కేటీఆర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా రాజకీయాలపై దృష్టి పెట్టడం మాని రాష్ట్రంలో విజృంభిస్తున్న డెంగీ, మలేరియా ఇతర విషజ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు..రుణమాఫీ పూర్తి కాక.. లక్షలాది రైతులు రగిలిపోతుంటే.. వారివైపు కన్నెత్తి చూడకుండా హస్తిన యాత్రలా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఒకటి కాదు.. రెండు కాదు ఎనిమిది నెలల్లో ఏకంగా 20 సార్లు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడతారా? రిమోట్ కంట్రోల్ పాలనతో రైతులను బలి చేస్తారా? అని ఎక్స్ వేదికగా శుక్రవారం ట్వీట్ చేశారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే "చలో ఢిల్లీ" కాదు.. "చలో పల్లె" చేపట్టాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఎన్నికల్లో అన్నీ గాలిమాటలు చెప్పారని, గద్దెనెక్కగానే గాలిమోటర్లలో ఊరేగుతున్నారని విమర్శించారు.. మీ యాత్రలతో తెలంగాణ ప్రజలకు ఒరిగిన ప్రయోజనమేంటి రేవంత్ జీ అంటూ నిలదీశారు.%అన్నదాతలను ఆగంచేసి.. దేశ రాజధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తే.. రైతుల తండ్లాట తీర్చేదెవరు.. రుణమాఫీ పూర్తిచేసెదెవరు? అంటూ సీఎం రేవంత్‌పై కేటీఆర్ ప్రశ్నలు కురిపించారు. అధిష్ఠానం మెప్పు కోసం పగలూ రాత్రి తపన తప్ప అన్నం పెట్టే రైతుల తిప్పల గురించి ఆలోచించే తీరిక లేదా? అంటూ ఫైర్ అయ్యారు. రైతులకేమో మాయమాటలు.. ఢిల్లీ పెద్దలకు మాత్రం మూటలా? అని ప్రశ్నించారు.

## విద్యార్థినిపై స్కూలు బస్సు డ్రైవర్ అత్యాచారం



చండీగఢ్: మార్ఫింగ్ చేసిన ఫోటోలతో ఒక 12వ తరగతి చదువుతున్న మైనర్ బాలికను బ్లాక్‌మెయిల్ చేసి ఆమెపై అత్యాచారానికి పాల్పడిన ఒక స్కూలు బస్సు డ్రైవర్‌ను పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. పంజాబ్‌లోని జీరక్‌పూర్‌లో ఈ దారుణం జరిగింది. నిందితుడు మొహమ్మద్ రజాఖ్(26) కొన్ని నెలల పాటు ఆ మైనర్ బాలికను వెంబడించి ఆమెతో స్నేహం కోసం ప్రయత్నించాడని, అయితే ఆ బాలిక అందుకు నిరాకరించిందని పోలీసులు గురువారం తెలిపారు. దీంతో ఆ బాలిక ఫోటోలను మార్ఫింగ్ చేసి వాటిని చూపి ఆమెను బ్లాక్‌మెయిల్ చేశాడని వారు చెప్పారు. తన కోర్కెను తీర్చకపోతే మార్ఫింగ్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని బెదిరించాడని వారు తెలిపారు. ఏడాది మే, జులై మధ్యలో ఆ బాలిక తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో మూడుసార్లు మెపై అత్యాచారానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. తమ కుమార్తె ప్రవర్తనలో మార్పును చూసిన తల్లిదండ్రులు ఏం జరిగిందని ప్రశ్నించగా ఆ బాలిక తనపై జరిగిన అఘాయిత్యాన్ని వారికి చెప్పిందని, దీంతో తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బుధవారం నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు డిఎస్‌పి జస్పిందర్ సింగ్ తెలిపారు. నిందితుడిపై పోక్సో చట్టంతోపాటు ఐపిసిలోని ఇతర సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.12వ తరగతి విద్యార్థినిపై స్కూల్ బస్సు డ్రైవర్ పలుమార్లు అత్యాచారం చేసిన సంఘటన పంజాబ్ రాష్ట్రం మోహాలీలోని జిరాక్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ%. ముహ్మద్ రజాక్ అనే వ్యక్తి ఓ స్కూల్ బస్సుకు డ్రైవర్‌గా పని చేస్తున్నారు. అదే స్కూళ్లో 12 వ తరగతి చదువుతున్న 17 ఏళ్ల బాలికను పలుమార్లు లైంగికంగా వేధింపులకు గురి చేశాడు. బాలిక ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆమెను రజాక్ లొంగదీసుకున్నాడు. పలుమార్లు బాలికపై బస్సు డ్రైవర్ అత్యాచారం చేశాడు. ఈ విషయం బాలిక తన కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు పోస్కో యాక్టు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## మహిళా జర్నలిస్టు దాడిపై స్పందించిన మహిళా కమిషన్

కొండారెడ్డిపల్లె: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లెలో మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటన పట్ల మహిళా కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూలు ఎస్పీకి మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద లేఖ రాశారు. నిందితులపై తీసుకున్న చర్యలను పేర్కొంటూ నివేదిక ఇవ్వాలని కూడా ఆదేశించారు.

కొండారెడ్డిపల్లెలో దాడికి గురైన మహిళా జర్నలిస్టులు సరిత, విజయా రెడ్డి శుక్రవారం నేరెళ్ల శారదను కలిశారు. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. తమపై కాంగ్రెస్ వర్గీయులు దాడి చేశారంటూ ఈ జర్నలిస్టులు గురువారం స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.రుణమాఫీపై రైతుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి వీరిద్దరు వెళ్లారు.

కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 150 మంది తమను చుట్టుముట్టి అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపించారు. 'ఇక్కడ మీకేం పని?' అంటూ తమపై దౌర్జన్యానికి దిగారని ఆ జర్నలిస్టులు తెలిపారు. తాము రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలకు సంబంధించిన మెమొరీ కార్డులను లాక్కున్నారని కూడా వారు ఆరోపించారు. ఈ ఘటనపై వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు మహిళా కమిషన్‌కు వినతిపత్రం అందించారు.

## నోట్ల పిచ్చి కుదిరింది



రద్దీ ప్రాంతాల్లో డబ్బులు వెదజల్లి న్యూసెన్స్ చేసిన యూట్యూబర్‌ను కూకట్‌పల్లి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూకట్‌పల్లి ఎసిపి వివరాలు వెల్లడించారు. యూట్యూబర్ కోరపాటి వంశీ మోడలింగ్, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టింగ్ చేస్తుంటాడు. క్రమంలోనే వంశీ రెండు నెలల క్రితం తన స్నేహితుడితో కలిసి బైక్‌పై కూ కట్‌పల్లి నుంచి జెఎన్‌టియూ వైపు బుల్లెట్ బైక్‌పై వెళ్తూ కూకట్‌పల్లి మెట్రోస్టేషన్ వద్ద వంద రూపాయల నోట్లు వెదజల్లా డు. డబ్బులు కిందపడడంతో ఆ దారిలో వెళ్తున్న వారు వాటిని పట్టుకునేందుకు ఎగబడ్డారు. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడ్డాయి. డబ్బులు వెదజల్లిన ప్రాంతంలో ట్రా ఫిక్ జాం ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో గురువా రం వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తాయి.గతంలో కూ డా వంశీ ఇలాగే కూకట్‌పల్లి, కెపిహెచ్‌బి పోలీస్‌స్టేషన్ల పరిధి లో డబ్బులను వెదజల్లడంతో పోలీసులు కేసు నమోదు చేశా రు. బిఎన్ఎస్ 292, 125 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. రీల్స్ కోసం ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని పోలీసులు హెచ్చరించారు. ఇలా చేసే వా రిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎసిపి శ్రీనివాస్ తెలిపారు.

## మావాళ్లకు సిఎం
## పదవిపై ఆసక్తి లేదు: శరద్ పవార్

పుణె : మహారాష్ట్రలో ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థిని ప్రతిపక్ష ఎంఎఇఎ ప్రకటించాలని శివసేన (యుబిటి) ఒత్తిడి తీసుకువస్తున్న నేపథ్యంలో తమ పార్టీలో ఎవ్వరికీ ఆ పదవిపై ఆసక్తి లేదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్ శుక్రవారం విస్పష్టంగా ప్రకటించారు. ఎన్నికలు జరగవలసి ఉన్న తమ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని మార్చడంపైనే వారు దృష్టి కేంద్రీకరించారని ఆయన తెలిపారు.ఠాణె జిల్లా బద్లాపూర్‌లో ఒక పాఠశాలలో ఇద్దరు మైనర్ బాలికలపై లైంగిక అత్యాచారం ఘటనపై ఈ నెల 20 నాటి నిరసనల కారణంగా మహా వికాస అఘాడి (ఎంవిఎ) భాగస్వామ్య పక్షాల మధ్య అసెంబ్లీ ఎన్నికల కోసం సీట్ల పంపిణీపై చర్చలు ఆలస్యం అయ్యాయని, ఆ చర్చలు ఈ నెల 27న జరుగుతాయని శరద్ పవార్ తెలియజేశారు. రాష్ట్ర స్థాయి ప్రతిపక్షాల కూటమి ఎంవిఎలో కాంగ్రెస్‌తో పాటు శివసేన (యుబిటి), ఎన్‌సిపి (ఎస్‌పి) భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సిఎం అభ్యర్థి నిర్ణయంపై కాంగ్రెస్ భిన్న వైఖరి అనుసరిస్తుండగా, ఆ విషయాన్ని ఎంవిఎ తేల్చాలని శివసేన (యుబిటి) అధ్యక్షుడు ఉద్ధవ్ థాక్రే పట్టుబట్టుతుండడంపై ప్రశ్నకు శరద్ పవార్ సమాధానం ఇస్తూ, తమ పార్టీకి సంబంధించినంత వరకు సిఎం పదవికి అభ్యర్థిగా నిలిచేందుకు ఎవ్వరూ ఆసక్తి చూపడం లేదని చెప్పారు.ఎన్నికలకు ముందు బిజెపి, శివసేన, ఎన్‌సిపితో కూడిన అధికార మహాయుతికి ప్రత్యామ్నాయం కల్పనపైనే దృష్టి కేంద్రీకరించాలని పవార్ స్పష్టం చేశారు. 'నాకు సంబంధించినంత వరకు నేను బరిలో లేను, అందుకే ఈ అంశం (సిఎం అభ్యర్థి) ప్రస్తావించవలసిన అవసరం ఇప్పుడు లేదు. ప్రస్తుతం జనం ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారు. వారికి ప్రత్యామ్నాయం చూపడంపైనే దృష్టి కేంద్రీకరించడం అవసరం' అని పవార్ చెప్పారు. ఎంవిఎ పక్షాలు సాధ్యమైనంత త్వరగా సీట్ల పంపకాన్ని ఖరారు చేయాలని పవార్ సూచించారు.

జనశక్తి

శనివారం
ఆగస్టు 24, 2024

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రుచిగా పరిశుభ్రంగా ఉండాలి

◆ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలుగు జనశక్తి ఆగస్టు 23 :** విద్యార్థులకు సన్నబియ్యంతో అందించే మధ్యాహ్న భోజనం రుచిగా పరిశుభ్రంగా ఉండాలని శామీర్ పేట్ మండలం లోని అలియాబాద్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజన పథకం నిర్వహాణను పరిశీలించేందుకు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టరు శామీర్ పేట్ మండలంలోని అలియాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. విద్యార్థులకు సన్నబియ్యంతో అందించే మధ్యాహ్న భోజనం రుచిగా పరిశుభ్రంగా ఉండాలని పాఠశాల



ప్రధానోపాధ్యాయుడికి అదనపు కలెక్టరు సూచించారు. అదనపు కలెక్టరు పాఠశాలలోని తరగతి గదులను తిరిగి పరిశీలించారు. వంటశాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్టపడి బాగా చదువుకొని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకొవాలని అదనపు కలెక్టరు విద్యార్థులకు బోధించారు. మధ్యాహ్న భోజనం రోజు పెడుతున్నారా, భోజనం ఏలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టరు భోజనం చేసారు.

# చీటింగ్ రాకెట్‌ను చేదించిన ఎస్.ఓ.టి మరియు కీసర పోలీస్ బృందం.







**మేడ్చల్ జిల్లా కీసర తెలుగు జనశక్తి ఆగస్టు 23 :** కీసర ఎల్ అండ్ ఓ పోలీసులతో పాటు రాచకొండకు చెందిన ఎస్ .ఓ .టి–I కలిసి ఒక ప్రముఖ ముఠాను పట్టుకోవడం జరిగింది.వారు తమను తాము ముఖ్యమైనదిగా భావించి అమాయక ప్రజలను మోసం చేయడంలో మునిగిపోయారు. అతను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల నెపం, డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌లను కేటాయించడం మరియు,
రూ. 1.29 కోట్ల మొత్తంతో కూడిన జాబ్ ఛీటింగ్ రాకెట్ మరియు, స్వాధీనం చేసుకున్న డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులు, నగదు – మరియు మొబైల్ ఫోన్‌లు
పక్కా సమాచారంతో ఎస్‌ఓటీ, మల్కాజిగిరి & కీసర పోలీసులు, రాచకొండ పోలీసులు అమాయకులను మోసం చేసిన ఆరుగురిని పట్టుకున్నారు. వీరిలో ఒక నిందితుడు ఎ. సురేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా వేం నరేందర్ రెడ్డిగా నటించాడు.
తెలంగాణా, పోస్టింగ్ ల కోసం ఇష్టానుసారంగా బదిలీల ముసుగులో 7 మందిని మోసం చేశారు. అంతేకాకుండా చెర్లపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌లు మంజూరు చేస్తానని ఆరోపించిన ఆరుగురు నిందితులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఇతర అమాయకులను మోసం చేశారు.
అందరూ కలిసి రూ. 1.29 కోట్లు మోసం చేశారు.

**నిందితుల వివరాలు:–**

1 : అనుగు సురేందర్ రెడ్డి తండ్రి లేట్ బాల్రెడ్డి, వయసు 34 సంవత్సరాలు, వృత్తి: కేటరింగ్ (జెడ్. పి. హెచ్ ఎస్ కుషాయిగూడ లో మిడ్ డే మీల్స్ ఏజెన్సీ) చిరునామా: ఫ్లాట్ నెంబర్ 145, గణేష్ నగర్, వాసవి శివ నగర్ దగ్గర, కుషాయిగూడ, స్వగ్రామము : హుస్నాబాద్ గ్రామము, భువనగిరి మండలం.
2 : మెరీనా రోజ్ వైఫ్ ఆఫ్ జెరోమ్ ,వయస్సు 52 సంవత్సరాలు, వృత్తి : ఇంటి భార్య చిరునామా: ప్లాట్ నెంబర్ 2, చండీశ్వరి నగర్ కాలనీ, నాగారం, కీసర.
3: బొలుగుల అంజయ్య తండ్రి యాదయ్య, వయసు 34 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి, చిరునామా: హౌస్ నెంబర్ 8–189, ఎస్ .ఎల్ .ఎన్. ఎస్ కాలనీ, అన్నోజిగూడ, పోచారం. స్వగ్రామం: తుక్కాపురం గ్రామం, ఆత్మకూర్ మండలం, నల్గొండ.
4 : బండ వెంకటేష్ తండ్రి లేట్ మల్లయ్య, వయస్సు 55 సంవత్సరాలు, వృత్తి: సెక్యూరిటీ గార్డ్, చిరునామా: సాయి నగర్ దమ్మాయిగూడ, కీసర, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా.
5 : కట్రావత్ గోపాల్ నాయక్, తండ్రి కాండీయా నాయక్, వయస్సు : 48 సంవత్సరాలు, వృత్తి : మీ సేవ, చిరునామా : ప్లాట్ నెంబర్ 44, జై కిసాన్ కాలనీ, జమ్మిగడ్డ.
6 : ఏ. హర్షిని రెడ్డి, భర్త సంజీవరెడ్డి, వయస్సు : 33 సంవత్సరాలు, వృత్తి : ప్రైవేట్ టీచర్, చిరునామా : ప్లాట్ నెంబర్ 200, టిపిఎస్ కృష్ణానగర్ కాలనీ, గోధుమ కుంట గ్రామం, కీసర.

**స్వాధీనం చేసుకున్న ఆస్తి :**

1 . నకిలీ డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు కాపీలు – 98
2 . డూప్లికేట్ స్టాంపులు (ఆర్డీవో కీసర )–2
3 . మొబైల్ ఫోన్లు– 8
4 . నగదు రూ 1,97,000/–

నిందితుడు విద్యా శాఖకు చెందిన మరో ఏడు మందిని మోసం చేసి తనకు తానుగా ఫోన్లో మాట్లాడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా వేం నరేందర్ రెడ్డిగా నటించి రూపాయలు7,00,000/– (ఏడు లక్షలు ) వసూలు చేశాడు. వారి ఆసక్తి గల ప్రదేశాలకు బదిలీలు అందించడానికి సాకు.
మిడ్ డే మీల్స్ కాంట్రాక్ట్ ఉన్న నిందితుడు సురేందర్ రెడ్డి కి ఎంఈఓ ఆఫీస్ తో పరిచయాలు ఉన్నాయని, తనను తాను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిగా చూపిస్తూ తెలంగాణ ప్రభుత్వంలో తనకు అధిక ప్రాబల్యం ఉందని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపులు చేయడంలో తనకు సహాయం చేస్తానని, అమాయక ప్రజలను నమ్మించేవాడు. మరియు అతను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలు పొందడంలో వారికి సహాయం చేస్తాడు. దీన్ని ఆసరాగా తీసుకొని నిందితులు చాలామంది అమాయకులను మోసం చేసి నిందితులు మెరీనా రోజ్, బండ వెంకటేష్, బొలుగుల లింగయ్య తదితరులు ఏకంగా 100 మందిని మోసం చేశారు.
సిఆర్. నంబర్. పి.ఎస్ కీసర ఐ.పీ.సీ యొక్క
655/2024 U/S 406,419,420,468,471,474 R/W 34
ఈ కేసులో నవంబర్ 2023 నెలలో బాధితురాలు ఫిర్యాదు దారు కళ్యాణి నిందితురాలు మెరీనా రోజ్ ను సంప్రదించగా వారిని మరొక నిందితుడు సురేందర్ రెడ్డి మరియు ఇతర నిందితులకు పరిచయం చేశారు. వారు డబ్బులు ఇస్తే వారి పేర్లపై డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఒక్కో ఫ్లాట్ కు 2.5 లక్షలు. దీని ప్రకారం బాధితుడు అతని సహ సోదరుడితో కలిసి ఒక్కొక్కరు 2.5 లక్షలు చొప్పున మొత్తం 5 లక్షలు చెల్లించారు. అంతేకాకుండా నిందితులు ఏ1 నుండి ఏ4 వరకు కలిపి సుమారు 100 మంది బాధితులను మోసం చేశారు.
3 . సి ఆర్ నెంబర్ 656/2024 %ఖ/ా 406,420 =/ఔ 34 శీట ఖూజ శీట% పి .ఎస్ కీసర.
ఈ కేసులో నిందితులు ఏ 1 నుండి ఏ4 వరకు మరో ఇద్దరు అమాయకులను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసి వారి నుంచి రూపాయలు 18.5 లక్షలు వసూలు చేశారు.
1 . బదిలీ ఆఫర్ బాధితులు –07( మొత్తం సేకరించిన మొత్తం ఏడు లక్షలు)
2 . డబల్ బెడ్ రూమ్ ఇల్లు బాధితులు– 98 (మొత్తం సేకరించిన మొత్తం 1.4 కోట్లు)
3 . జాబ్ ఫ్రాడ్ బాధితులు –02 (మొత్తం సేకరించిన మొత్తం 18.5 లక్షలు)
మొత్తం – 1.29 కోట్లు
బదిలీలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ,ఉద్యోగ మోసం లలో నిందితులు స్వీకరించిన మొత్తం లో స్వీకరించబడింది
1 . ఏ. సురేందర్ రెడ్డి 7,00,000/– 88,39,000/– 10,50,000/– 1,05,80,000/–
2 . మెరీనా రోజ్ 12,50,000/–5,00,000/–17,50,000/–
3 . బలుగుల అంజయ్య 2,50,000/–3,00,000/–5,50,000/–
4 . బండ వెంకటేష్ 40,000/–40,000/–
5 . గోపాల్ నాయక్ 30,000/–30,000/–
గృహాల కేటాయింపు కోసం ఏ వ్యక్తి/ మధ్యస్థ వ్యక్తి నీ ఎప్పుడు సంప్రదించవద్దని రాచకొండ పోలీసులు ప్రజలందరికీ విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇంకా ఎవరైనా అమాయకులు నిందితుల చేతిలో మోసపోయినట్లయితే కీసర పోలీసులను ఆశ్రయించవచ్చని కూడా తెలపడం జరిగింది. అలాగే ప్రభుత్వ అధికారులు/ ప్రభావవంతమైన వ్యక్తుల పేరుతో తమను తాము అనుకరిస్తూ, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం చేసే మోసగాళ్ల గురించి, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుల పేరుతో మోసం చేసేవారి గురించి తెలుసుకోవాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది. జాగ్రత్త: ప్రభుత్వ అధికారులు/రాజకీయ నాయకులుగా అనుకరిస్తూ అమాయకులను మోసం చేస్తున్న మోసగాళ్లు, ప్రైవేటు/రాష్ట్ర/కేంద్ర విభాగాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వారి పేర్లను దుర్వినియోగం చేయడం, కోరిన స్థలాలకు బదిలీలు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయింపుల్లో ఇతర ప్రభుత్వ లబ్ధిదారుల కార్యక్రమాలు. ఇలాంటి ఘటనలో ప్రజలు రాచకొండ పోలీసులను ఆశ్రయించాలని కోరడం జరిగింది.

## పోచారం శ్రీనివాస్ రెడ్డితో గిరెడ్డి మహేందర్ రెడ్డి రుణమాఫీ గూర్చి చర్చ



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి (తెలుగు జనశక్తి) ఆగస్టు 23 :** ఈరోజు హైదరాబాదులో వ్యవసాయ శాఖ సలహాదారులు మరియు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని బొకేతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆయనతో కలిసి రైతులకు రుణమాఫీ గురించి చర్చించడం జరిగింది. రుణమాఫీలు రాక చాలామంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో చర్చించి ప్రతి ఒక్క రైతుకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రానున్న రోజుల్లో రైతులకు గిట్టుబాటు ధర పంటలకు రైతు పంట ఇన్సూరెన్స్ గురించి చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గిరెడ్డి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ..



**కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలం తెలుగు జనశక్తి ఆగస్టు 23..** కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని మీడియా సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష లోపు రుణమాఫీ చేస్తామని మాట తప్పారని కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందని ఆయన అన్నారు. అర్హులైన అందరికీ రుణాలు మాఫీ అయ్యాయని పేర్కొన్నారు. కొన్ని చిన్న చిన్న తప్పిదాల వల్ల మాఫీ కాని వారికి త్వరలో మాఫీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల యువజన అధ్యక్షులు మల్లయ్య గారి ఆకాష్ ,మరియు నాయకులు నాగభూషణం గౌడ్ ,హరిన్, శ్రీనివాస్ రెడ్డి ,తోటరాజు ,సాయ గౌడ్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల మరమత్తు పనులను పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా తెలుగు జనశక్తి ఆగస్టు 23 :** బిచ్కుంద కస్తూరిబా పాఠశాలలో జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల మరమత్తు పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. విద్యార్థులు తాగునీటి సౌకర్యాలతో ఏర్పాటు చేసిన కుళాయిలను చూశారు. వంటగది, విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికారాన్ని పరిశీలించారు. పాఠశాల పరిసరాలను సందర్శించారు. పాఠశాల ఆవరణలో వన మహొత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి రెండు మొక్కలను దత్తత తీసుకొని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఓ రాజు, డిపిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవో గోపాల్, ఎంపీవో అబ్బ గౌడ్, ప్రిన్సిపల్ రాగిణి, అధికారులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి...



**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి (తెలుగు జనశక్తి) ఆగస్టు 23 :** జిల్లా కలెక్టర్ మరియు ఎల్లారెడ్డి ఆర్డీఓ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిలోని ఆర్డీఓ,కార్యాలయంలో ఓటు హక్కుపైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఆర్డీఓ మాట్లాడుతూ... రాబోవు స్థానిక ఎన్నికల కార్యాచరణ మరియు 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులు ఓటు నమోదుకు సహకరించాలని పార్టీ నాయకులతో ఆర్డీఓ మన్నే ప్రభా కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి తహసీల్దార్ మహేందర్ కుమార్, భారాస నాయకులు అట్కారి బబ్లు, ఎల్లారెడ్డి పట్టణ బిఎస్పి అధ్యక్షులు మర్లు సాయిబాబా, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కుచులకంటి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గఫ్ఫార్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దచెరువు అభివృద్ధిపై అర్కిటెక్ట్‌తో సమావేశమయిన ఎమ్మెల్యే మదన్ మోహన్...



**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ( తెలుగు జనశక్తి ) ఆగస్టు 23 :** ఎల్లారెడ్డి పట్టణం లోని పెద్ద చెరువు అభివృద్ధి ప్రణాళిక లపైన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, ఎమ్మెల్యే కార్యాలయం లో అర్కిటెక్ట్ తో సమావేశం నిర్వహించడం జరిగింది. చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చడం, పిల్లల కోసం ఉద్యానవనాన్ని నిర్మించడం మరియు ఎల్లారెడ్డి ప్రజల కోసం ఆ ఉద్యానవనంలో రోజువారీ వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేయడంపై అర్కిటెక్ట్ నివేదికలను తయారు చేసి, ఎమ్మెల్యే మదన్ మోహన్ కు స్పష్టమైన ప్రణాళికలను అందజేశారు.

# చంద్రయాన్ విజయానికి ఏడాది పూర్తి

– జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకున్న చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల





**కామారెడ్డి జిల్లా తెలుగు జనశక్తి ఆగస్టు 23 :** చంద్రుడి పైన చంద్రయాన్ –3 విజయవంతంగా లాండింగ్ అయిన మధుర క్షణాలు ప్రతి భారతీయుడు గుండెల్లో నింపుకునే రోజైన ఆగస్టు 23 వ తేదీకి ఒక సంవత్సరం పూర్తయినందున అంతరిక్ష దినోత్సవాన్ని యావత్ భారతదేశం జరుపుకుంటుందనీ పాఠశాల ఉపాధ్యాయుడు రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలో విశేష కృషి చేసిన వ్యవస్థ ఆధ్యుడు శ్రీ విక్రమ్ సారాభాయ్ ని భారతీయ శాస్త్రవేత్తలను కీర్తించుకోవాల్సిన సుదినం అన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో ప్రపంచ దేశాలతో పోటీపడి అతి తక్కువ ఖర్చుతో విజయవంతమైన ప్రయోగాలు చేస్తూ, ప్రపంచ దేశాలకు సైతం సహాయ సహకారాలు అందిస్తున్నందుకు భారతీయులుగా మనం గర్వపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్స వాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు జరుపుకున్నారు. భారత కీర్తి పతాకాన్ని అంతరిక్షంలో సైతం ఎగరవేస్తున్న శాస్త్రవేత్తల కృషిని ఆయన విద్యార్థులకు వివరించారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి (తెలుగు జనశక్తి) ఆగస్టు 23 :** రామారెడ్డి మండలంలోని అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది సింగరాయపల్లెకు చెందిన అనిల్ (26) కుటుంబ అవసరాల కోసం గల్ఫ్ దేశానికి అప్పుచేసి వెళ్ళాడు. తిరిగి అప్పు చెల్లిస్తాను లేదో అనే ఆలోచనలతో మనస్థాపానికి గురై బుధవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో దూలానికి ఉరి వేసుకొని చనిపోయినట్లు రామారెడ్డి మండల ఎస్సై నరేష్ తెలిపారు. మృతుడి భార్య సౌభాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామనీ తెలిపారు.

జనశక్తి

శనివారం
ఆగస్టు 24, 2024

# చెరువుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి

## - బోడుప్పల్‌లో పర్యటించిన అధికారులు





**మేడ్చల్ జిల్లా బోడుప్పల్ తెలుగు జనశక్తి ఆగస్టు 23 :** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పలు చెరువులను అతిత్వరలో సుందరికరణ చేస్తామని హెచ్ ఎండీఏ అధికారులు తెలిపారు. ఈ మేరకు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి బోడుప్పల్ లోని లు చెరువులను సందర్శించారు. అనంతరం త్వరిత గతిన చెరువుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ మేనేజర్, ఏహెచ్ఎండీఏ డీఈ,మున్సిపాల్ డీఈ,డిప్యూటీ,మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు పులకండ్ల జంగారెడ్డి,కార్పొరేషన్ డీఈఈ,ఏఈఈ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న చెరువులను పూర్తి స్థాయిలో పరిరక్షించేందుకు విశేషంగా కృషి చేస్తున్నామని అందులో భాగంగానే చెరువుల సుందరీకరణపై దృష్టి సారించామని అన్నారు.



# విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..





**కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలం తెలుగు జనశక్తి ఆగస్టు 23 :** ఈరోజు మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో రూ. 2 కోట్ల వ్యయంతో చేపట్టిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు శంకుస్థాపన చేశారు.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, లక్ష రూపాయల రుణమాఫీ కూడా సరిగా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు..నేడు అదే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి ఆదరణ పొందుతుంటే ఓర్వలేక ధర్నాల పేరిట ప్రజలను, రైతులను మభ్య పెడుతున్నారని అన్నారు..దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని,దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని నిండా ముంచింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు.. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని, హామీ ఇస్తే అమలు చేసి తీరుతుందని చెప్పారు..కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి రుణమాఫీ ఆగిపోయిందని..త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ మాఫీ చేస్తామని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు..

# బిజెపి సభ్యత్వంలో ప్రపంచంలో మొదటి స్థానాన్ని నిలబెట్టుకోవాలి

## - 8800002024 సభ్యత్వ నమోదు నంబర్..
## - బీజేపీ సీనియర్ - నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్.

**కామారెడ్డి జిల్లా తెలుగు జనశక్తి ఆగస్టు 23 :** బీజేపీ సభ్యత్వ నమోదు -2024 సంవత్సర కార్యక్రమం నిర్వహించారు.కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ సీనియర్ నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, వచ్చే నెలలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని, సెప్టెంబర్ 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోది సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం చేస్తారని, తర్వాత 3 వ తేదిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం చేస్తారని అనంతరం 5 వ తేదిన జిల్లాలలో సభ్యత్వ నమోదు ప్రారంభం చేయాలని సూచించారు. 2014లో చైనా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని అధిగమించిన బీజేపీ పార్టీ సభ్యత్వంలో ప్రపంచంలో మొదటి స్థానాన్ని నిలబెట్టుకుటుందని అన్నారు. ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలనీ సూచించారు. 8800002024 సభ్యత్వ నమోదు నంబర్ అని ఈ నంబర్ కి మిస్ కాల్ ఇవ్వడం ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవచ్చని, నమో ఆఫ్ ద్వారా, ఒక వేళ




ఇవి వీలు కానీ వారు సభ్యత్వ నమోదు దరఖాస్తు ఫారం ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి నేరెళ్ళ ఆంజనేయులు, బీజేపీ సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, నీలం చిన్న రాజులు, రంజిత్ మోహన్, పైలా కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లు లక్ష్మారెడ్డి, లింగారావు, శ్రీనివాస్, శ్రీధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటురి శ్రీకాంత్, కౌన్సిలర్ లు శ్రీనివాస్, నరేందర్, నాయకులు ఆకుల భరత్, సంధ్య, వేణు, భాస్కర్, మరియు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ.. అంతరిక్ష.. దినోత్సవం..

## గాంధారి.. ఉన్నత.. పాఠశాలలో..






**కామారెడ్డి జిల్లా గాంధారి తెలుగు జనశక్తి ఆగస్టు 23 :** గాంధారి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేషనల్ స్పేస్‌డే పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భారతదేశానికి విశ్వ కీర్తిని అందించిన చంద్రయాన్ 3 ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువం ఉపరితలంపై అడుగుడిన రోజును జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నారని, ఈ విజయం భారతీయులందరికీ ఎంతో గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగా వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఇస్రో రూపంలో ఏర్పాటు చేసిన మానవహారం అలరించింది. విద్యార్థిని విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన చంద్రయాన్ 3, మంగళ్ యాన్, గగన్ యాన్, ఇండియన్ శాటిలైట్స్, సోలార్ శాటిలైట్ లాంచింగ్ వెహికల్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీదేవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వనజ,శంకర్ గౌడ్, మనోహర్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులకై తిరగబడ్డ నాయక 'పోడు బిడ్డ'

## - గుమ్మడి లక్ష్మీనారాయణ ఆదివాసీ రచయితల వేదిక

**కామారెడ్డి జిల్లా తెలుగు జనశక్తి ఆగస్టు 23 :** ఆదివాసీల హక్కుల కోసం పోరాడి అమరులైన వీరులలో చేనేని భీమయ్య అనామక నాయకపోడ్ వీరుడు. రాజ్ గోండ్ నాయకపోడ్ తెగలో పుట్టిన చేనేని భీమయ్య ఆదివాసీల హక్కుల కోసం 1988 లో ఉద్యమాన్ని ప్రారంభించాడు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని మద్దిగుడ గ్రామంలో భీమయ్య ఒక నిరుపేద కుటుంబంలో పుట్టాడు. కనీస నివాస సౌకర్యం కూడా లేని పేదకుటుంబం భీమయ్యది. 'ప్రజల ముంగిట ప్రజాపాలన' లో భాగంగా 1986, మే 20న ఆదిలాబాద్ జిల్లా గిన్నెదరికి వచ్చిన ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆదివాసులు నివసించే గడ్డి గుడిసెలను చూసి చలించిపోయారు. ఆదివాసులకు ఇల్లు మంజూరు చేయగా ఇళ్ల నిర్మాణం కోసం కట్టెలు అవసరం ఉండేవి. అడవిలోకి వెళ్ళి ఆదివాసులు కట్టెలు తెచ్చుకొంటుండగా మార్గ మధ్యలోనే అటవీ అధికారులు పట్టుకొని దట్టమైన అడవిలో బంధించి వారిపై దాడులు చేస్తూ, చిత్ర హింసలు పెట్టేవారు. నిజాం ప్రభుత్వం ఎలా చిత్రహింసలు పెట్టేదో, అటవీ అధికారులు కూడా నయా రాజాకార్లలాగా జులుం చేశారు. దీనిని జీర్ణించుకున్న చెనేని భీమయ్య అటవీ అధికారులపై ఆనాడు తిరగబడ్డాడు. కనీసం ఆదివాసులు బెంగళూరు పెంకతోనైనా ఇల్లు నిర్మించుకోకూడదా? ఆదివాసులపై ఎందుకంత కక్ష?.. వీటికి సమాధానం చెప్పాలని అంతా ఏకమై అటవీ అధికారుల కార్యాలయాలను ముట్టడించారు. కుమరంభీమ్ స్ఫూర్తితో అడవిపై ఆదివాసులకే సర్వ హక్కులుంటాయని అటవీ అధికారుల నిర్బంధాలను ప్రశ్నించేందుకు భీమయ్య ఆధ్వర్యంలో ఆదివాసులు నడుం బిగించారు.

**దీనిని జీర్ణించుకోలేక...!**

అధికారులు ఆదివాసి గుడేలైన సావిగూడెం, గట్రలేపల్లే, తుడేంగుడేం, పెద్దగుడ, దేవపూర్, మదిగుడేం లపై ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా పోలీసు బలగాలతో దాడులు చేసి ఇళ్ల నిర్మాణంకోసం తెచ్చుకున్న కర్రలను లారీల్లో నింపుకొని తీసుకపోయేందుకు ప్రయత్నించారు. అటవీఅధికారుల తీరుపై ఆదివాసి మహిళలు పెద్ద ఎత్తున బయటకు వచ్చి ఆ అధికారులపై ఎదురుదాడి చేశారు. దీనిని జీర్ణించుకోలేని అటవీ అధికారులు పోలీసు బలగాలను తీసుకువచ్చి మహిళలని కూడా చూడకుండా వారి ఇళ్లపై దాడులు నిర్వహించారు. దొరికిన మహిళలను చిత్రహింసలు పెడుతూ దాడి చేశారు. అడవి సంపదను అక్రమంగా అమ్ముకునేది ఫారెస్ట్ అధికారులు. కాని ఆదివాసులు ఆడవి సంపదను కాపాడుకునేవారు. కావాలని ఫారెస్ట్ అధికారులకు ఆదివాసులు అడ్డుపడుతున్నారని ఈ నేపథ్యంతోనే ఆదివాసి గూడెలపై దాడులు చేయడం జరిగింది. ఆదివాసి తెగలు అన్ని ఏకమై భీమయ్య ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు తీసుకు వెళ్తున్న కర్ర లారీలను పోకుండా ఆదివాసులు ఎడ్లబండ్లను అడ్డం పెట్టి ఫారెస్ట్ అధికారులపై దండయాత్ర చేయగా పోలీసులు అదివాసులపై కాల్పులు జరిపి అనేక మంది ఆదివాసులను గాయపరిచారు. అప్పటికే పోలీసు బలగం మొత్తం అడవిలో ఖాకీవనం కావడంతో మరింత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. హెరీరా హెరీరీగా జరిగిన పోరులో చేనేని భీమయ్య బుల్లెట్ గాయాలపాలై పేగులు బయటకు వచ్చినా గట్టిగా టవాలా చుట్టుకొని పోలీసులకు ఎదురొడ్డి ప్రాణాలు విడిచాడు. చాలా మంది ఆదివానులకు గాయాలయ్యాయి. బద్ది పాపయ్య,మడవి చిన్నబ్బాయి, స్మేడాకి భీం, అడ భీంరామ్ లను పోలీసులు బంధించి తీసుకువెళ్లి చిత్రహింసలు పెడుతూ ఇబ్బందులకు గురి చేశారు.



**1988లో ఆనాటి ముఖ్యమంత్రి...!**

ఎన్టీ రామారావు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు నిర్మించుకోవడానికి కావలసిన కలప కోసం ఉద్యమం చేయాల్సి వచ్చింది. ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఎదురొడ్డి పోరాటం చేశారు. ఈ పోరాటంలో మృతి చెందిన ఆదివాసీ మహిళల వార్త తెలుసుకున్న ఆనాటి జిల్లా కలెక్టర్ పీవీకే శర్మ, ఐటిడిఏ అధికారి సుబ్రమణ్యంలు మదిగుడ సంఘటన స్థలానికి చేరుకొని, అక్కడి పరిస్థితులు తెలుసుకొని జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేయగా ఆవేశంతో ఊగిపోయిన ఆదివాసులు అధికార్లపై తిరగబడ్డారు. ఆదివాసుల ప్రాణాలు పోయాక మీరు వస్తారా..! ఒక ముఖ్యమంత్రి చలించిపోయి ఇల్లు మంజూరు చేస్తే నిర్మాణం కోసం తెచ్చుకున్న కలపను కూడా అటవీ అధికారులు దౌర్జన్యంగా పోలీసులతో వచ్చి ఆదివాసులపై దాడి చేస్తూ, ప్రాణాలు తీస్తుంటే మీరు అప్పుడేం చేశారు?...అని ప్రశ్నించారు. పోయిన ప్రాణాలు ఇవ్వలేము కానీ ఉన్నవారికి ఉద్యోగం ఇచ్చి, ఆదుకుంటామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో నిస్సహాయులుగా మౌనం వహించారు. బాధిత కుటుంబంలో చదువుకున్న యువతకు అటవీ శాఖలో ఉద్యోగాలు కల్పించారు. చదువురాని వారికి సబ్సిడీ కింద సంక్షేమ పథకాలు మంజూరు చేసి, వ్యవసాయం చేసుకునేందుకు తగిన నిధులు ఇచ్చి వారి అభివృద్ధికి కృషి చేశారు. అటవీ హక్కుల పోరులో గాయపడిన భీమయ్య 1988, ఏప్రిల్ 24న మరణించారు.

**చేనేని భీమయ్య చేసిన పోరాటానికి ఫలితంగా..!**


గూడేలలో ఆదివాసి యువకులు ఉద్యోగం చేసే దిశగా ఎదిగారు. 2022లో మందమర్రిలో భీమయ్య విగ్రహమును స్వచ్ఛందంగా ఆదివాసీలే ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 24న భీమయ్య వర్ధంతి నిర్వహిస్తూ అయనకు ఘనంగా నివాళులు అర్పిస్తారు. పోడుబిడ్డ వీరమరణం పొంది 36 సంవత్సరాలు గడిచినా నాయకపోడు గిరిజనుల చరిత్ర విస్మయానికి గురైంది. ప్రభుత్వం భీమయ్య పోరాట స్ఫూర్తిని గుర్తించి వారికి తగిన సంక్షేమ ఫలాలు అందించాలి. అటవీ హక్కుల కోసం పోరాడిన అనామక ఆదివాసీ ముద్దుబిడ్డ భీమయ్యకు అక్షర నివాళీ.

# గాంధారి ప్రభుత్వ ఆసుపత్రిలో దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్




**కామారెడ్డి జిల్లా గాంధారి తెలుగు జనశక్తి ఆగస్టు 23 :** ఈనెల 20 తారీకున గాంధారి మండల కేంద్రంలో గల ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి చొరబడి కంప్యూటర్ కు సంబంధించిన పరికరాలు మరియు హాస్పిటల్ లోపల పార్క్ చేసిన ఒక బైకును దొంగలించారని హాస్పటల్ సిబ్బంది మమ్మాయి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోగా పరిశోధనలో భాగంగా అనుమానస్థులను విచారించగా గాంధారి మండలంలోని గుర్జాల్ గ్రామానికి చెందిన ములుగు గణేష్‌ఏగన్ని అనే పాత నేరస్థుడు ని పట్టుకొని విచారించగా అతను చేసిన నేరము ఒప్పుకొని ప్రభుత్వ ఆసుపత్రి నందు దొంగతనం చేసిన ద్విచక్ర వాహనాన్ని మరియు కంప్యూటర్ పరికరాలు అయిన ఒక %జూఖ, 2 ఖూా% లు, మౌస్, కీ బోర్డు ను గణేష్ వద్ద స్వాధీనం చేసుకొని, నేరస్తుడిని జ్యుడిషియషల్ రిమాండ్ కి పంపనైనది. కాగా నేరస్తుడైన గణేష్ పైన గతంలో గాంధారి మండలంలో గుడిమెట్ మహాదేవ స్వామి గుడిలో దొంగతనం కేసు, వివిధ ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడిగా ఉన్నాడు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

# వరుణద్వీపంలో దేవకన్యలు



**కన్యాకుబ్జాన్ని పాలించే తాలధ్వజునికి ఇరవైమంది కుమారులు. వారందరూ ఐదుగురు చొప్పున తూర్పు, ఉత్తర దిగ్విజయ యాత్రలు చేస్తున్నారు. ఇప్పుడు మూడో విడత శ్రీముఖుడు, విక్రముడు, విజయుడు, చిత్రభానుడు, నలుడు.. పశ్చిమ దిగ్విజయ యాత్రకు బయల్దేరారు. కొంకణ, టెంకణ, సౌరాష్ట్ర మొదలైన దేశాధిపతులను జయించారు. మహారాష్ట్రంలో ప్రవేశించారు. మహారాష్ట్ర దేశాధిపతి శ్రీధరుడు. ఆయన తన కూతురైన కమలావతికి స్వయంవరం చాటించాడు. ఆ వార్త విన్న కన్యాకుబ్జ రాకుమారులు కూడా ఆ దేశ రాజధాని ఉమాపురానికి వెళ్లారు. రాజశాసనం ప్రకారం అధికారులు.. స్వయం వరానికి వచ్చిన వారందరినీ తగిన విడిదులలో ప్రవేశపెట్టారు. ప్రతివారి వంశనామాలను, బిరుదాలను జాబితా రాసుకుని వెళ్లారు.**

శ్రీధరుడు పూర్వాచార పరాయణుడు. క్షత్రియ వంశమర్యాద ప్రకారం కూతురికి స్వయంవరం ప్రకటించాడు. ఎంపిక చేసిన కొన్ని రాజ్యాల వారికి ప్రత్యేకంగా లేఖలు రాసి, స్వయంవరానికి ఆహ్వానించాడు. అయితే కమలావతి సుగుణాలరాశి, అందాలభరిణ, విద్యలలో సాటిలేనిది. దాంతో ఆహ్వానాలు లేకున్నా.. కొంతమంది రాకుమారులు.. శ్రీముఖుడు మొదలైనవారిలాగా తమంతట తామే స్వయంవరానికి తరలివచ్చారు.

మహారాజు అధికారులు తీసుకొచ్చిన జాబితాలను వడబోశాడు. స్వయంవరానికి రావచ్చునంటూ ఉత్తములకు మాత్రమే ఆహ్వానాలు పంపాడు. తన స్థాయికి సరిపడని వారికి కొన్ని కానుకలిచ్చి.. విడిది నుంచే తిరిగి వెళ్లాల్సిందనీ, స్వయంవరానికి రానవసరం లేదనీ లేఖలు రాయించాడు. శ్రీముఖుడు మొదలైన కన్యాకుబ్జ రాకుమారులకు కూడా లేఖలు వెళ్లాయి.

'రాజపుత్రులారా! మీ రాజ్యం ఏమూల ఉందో మాకు తెలియదు. అంతేకాకుండా మీకు మేము ఆహ్వాన పత్రికలు పంపలేదు. కనుక ఈ లేఖతోపాటు కానుకలను స్వీకరించి, మీ స్వస్థలాలకు తిరిగి వెళ్లవచ్చు. ఇలా రాసినందుకు మాపై కోపగించవద్దు'.. అని ఉందా లేఖలలో.

లేఖలను చదువుకున్న శ్రీముఖునికి, అతని సోదరులకు విపరీతమైన కోపం కలిగింది. "లోకంలో రాజులందరూ తమ కూతుళ్లకు స్వయంవరాలు ఇలాగే జరిపిస్తున్నారా?! వచ్చినవారిని సభకు ఆహ్వానించాలి. వధువుకు నచ్చకపోతే తిరస్కరించాలి. అంతేకానీ, ముందుగానే సభకు రాకూడదని నిషేధాజ్ఞలు పంపడం సమంజసమేనా?! తమ్ముళ్లూ! దీనికి మనం ప్రతీకారం చేయాల్సిందే!" అన్నాడు శ్రీముఖుడు.

అందరూ 'సై అంటే సై' అన్నారు.

స్వయంవరం రోజు రానేవచ్చింది. ఐదుగురూ అశ్వాలను అధిరోహించి సభాభవనానికి వెళ్లారు. కరవాలాలు చేతబూని గుర్రాలపై నుంచి ఒక్కమారే కిందికి ఉరికారు. నలుగురు తమ్ముళ్లూ నాలుగువైపులా కాపు కాస్తుండగా శ్రీముఖుడు ముందుకు నడిచాడు. అడ్డువచ్చిన వారిని నిర్జించి, సభామంటపంలోకి దూసుకువెళ్లాడు. వరమాల చేతపట్టుకుని, ఆహూతులైన రాకుమారుల చరిత్రలను వింటున్న కమలావతి నడుము చుట్టూ చేతులు వేసి, భుజాలమీదికి ఎత్తుకున్నాడు. సభలోని వారంతా హాహాకారాలు పెడుతుండగా బయటికి నడవసాగాడు. కొందరు ఆయుధాలు ధరించి ఎదుర్కొన్నారు. చూస్తుండగానే వారంతా ఆ అన్నదమ్ముల చేతిలో ఓడిపోయి పారిపోయారు. చివరికి శ్రీధర మహారాజు స్వయంగా ఆయుధం పట్టాడు. అతణ్ని కూడా ఆ అన్నదమ్ములు చిత్తుగా ఓడించి, బందీగా పట్టుకున్నారు.

"రాజా! నీలో పస ఇంతమాత్రమేనా? ఈమాత్రం దానికే మావంటి వారిని నిషేధించి, అపకీర్తి మూటకట్టుకున్నావు కదా!" అని ఎద్దేవా చేశారు.

అందుకు శ్రీధరుడు.. "రాజపుత్రులారా! నాకిప్పుడు విచారం లేదు. నా కుమార్తెకు సర్వసమర్థుడైన వరుణ్నే ఎంపిక చేయాలన్న నా అభీష్టం నెరవేరింది. రుక్మిణీదేవిని శ్రీకృష్ణుడు చేపట్టినట్లుగా.. రాక్షసపద్ధతిలో నువ్వు నా కుమార్తెను చేపట్టావు. నేను సంతోషంగానే ఉన్నాను" అని పలికాడు.

దాంతో అతని కట్లు విప్పివేశారు. శ్రీధరుడు తన అల్లుణ్ని, అతని తమ్ముళ్లను భద్రగజాలపై కూర్చోబెట్టి విడిదికి తీసుకువెళ్లాడు. నాలుగురోజుల వ్యవధిలో శ్రీముఖునికి, కమలావతికి అంగరంగ వైభవంగా వివాహం జరిగింది. ఆ వివాహ వేడుకలో తన అల్లుళ్ల వీరత్వాన్ని గురించి శ్రీధరుడు నలుగురికీ గొప్పగా చెప్పుకోసాగాడు. ఆ స్తుతివచనాలను విన్నవారిలో కొందరు.. "మీ అల్లుళ్లు పాండవుల్లా లోకైకవీరులని ఒప్పుకోవచ్చు. కానీ, వీరికి వరుణ ద్వీపాధిపతి అయిన క్రోధనునితో కనుక పోరు సంభవిస్తే ఎవరు గెలుస్తారో అని సందేహంగా ఉంది" అని పలికారు.

వారి వ్యాఖ్యానాలను విన్న శ్రీముఖుడు.. "మామగారూ! ఆ క్రోధనుడెవరు? వాడి రాజ్యం ఎక్కడుంది?" అని ఉత్సాహంగా అడిగాడు.

"వత్సా! ఇక్కడికి నూరు ఆమడల దూరంలో.. పశ్చిమ సముద్రమధ్యలో వరుణద్వీపం ఉంది. ఆ ద్వీపాన్ని పాలించే క్రోధనుడు గొప్ప యంత్రబలం కలవాడు. తన ద్వీపానికి చుట్టూ సముద్రమధ్యలో యంత్రపు గనులు అమర్చాడు. ఎవరైనా తెలియకుండా ఓడలపై వెళుతూ ఆ గనులను గుద్దుకుంటే మునిగిపోయేలా ఏర్పాట్లు ఉంటాయి. సముద్రంలో క్రోధనుడు ఏర్పాటుచేసిన యంత్రాలు ఎక్కడెక్కడున్నాయో ఎవరూ కనిపెట్టలేరు. ఇంతెందుకు.. వాడి అనుమతి లేకుండా ఫాలాక్షుడు కూడా ఈ సముద్రాన్ని దాటి ఆ నగరంలో అడుగుపెట్టలేడు" అని చెప్పాడు శ్రీధరుడు.

ఆ మాటలు వింటూనే శ్రీముఖునిలో సమరోత్సాహం పెరిగింది.

"తమ్ములారా! పిరికిపందలైన వారిని ఎందరిని పడగొట్టినా ఏమున్నది గర్వకారణం?! నిర్వక్ర పరాక్రముడైన క్రోధనుడి వంటివాణ్ని నెగ్గినప్పుడు కదా మన పేర్లు లోకానికి తెలిసేది. పదండి.. దండయాత్రకు!" అన్నాడు కరవాలంపై చేయివేసి.

"అన్నా! కొత్త పెళ్లికొడుకువి నువ్వెందుకు? మంగళతోరణాలు వాడకముందే యుద్ధానికి ఉరకడం మంచిది కాదు. ఈ మాత్రం దానికి మేం నలుగురం చాలమా?! మమ్మల్ని పంపు చాలు" అని అతణ్ని నిలువరించారు నలుగురు తమ్ముళ్లూ. శ్రీముఖుడు అన్యమనస్కంగానే అందుకు ఒప్పుకొన్నాడు. అతని తరువాతివారిలో పెద్దవాడైన విక్రముడితో సహా నలుగురు అన్నదమ్ములూ మంచిముహూర్తంలో సముద్ర ప్రయాణం ప్రారంభించారు. వరుణావతీ నగరానికి పది యోజనాల దూరంగా దక్షిణతీరాన ఓడలు చేరాలని శ్రీధరుడు నిర్దేశించాడు. నావికులు నేర్పుగా గాలిని అనుసరించి, ఓడలను సముచిత వేగంతో నడిపిస్తున్నారు. అన్నదమ్ములు నలుగురూ నాలుగు ఓడలపై కూర్చున్నారు. విక్రముడు ముందుగా నడిచే ఓడలో కూర్చున్నాడు. నావికులకు అధిపతి అయిన సమయవేది అనేవాడితో మాట్లాడుతూ.. వరుణావతీ నగరాన్ని గురించి విశేషాలు తెలుసుకోసాగాడు.

"బాబూ! నేను చిన్ననాటినుంచి ఈ ఓడమీద తిరుగుతున్నాను. అనేక ద్వీపాలకు పోయాను కానీ, ఎన్నడూ వరుణావతీ నగరానికి పోలేదు. ఆ రాజు రావణాసురుడి లాంటివాడని అందరూ చెప్పుకొంటారు. వరుణద్వీపం నూరు ఆమడల వైశాల్యం కలదట. అతను సముద్రం చుట్టూ యంత్రపు గనులు వేశాడు. ఆ యంత్రాలు ఎక్కడున్నాయో తెలియకుండా ఓడలను నడిపిస్తే.. అవి తగిలి ఓడలు పగిలిపోతాయి. క్రోధనుడు ఎప్పటికప్పుడు తన యంత్రవ్యూహాన్ని మార్చివేస్తూ ఉంటాడు. నేను చాలాసార్లు ఈ దారిలో ప్రయాణించాను. ఈసారి కూడా దేవుడి దయవల్ల క్షేమంగా చేరుకోగలమని భావిస్తాను" అని చెప్పాడు సమయవేది.

విక్రముడు కూర్చున్న ఆ ఓడను అనుసరించే మిగిలిన ఓడలన్నీ నడుస్తున్నాయి. చాలాదూరం దక్షిణంగా పోయిన తరువాత ఓడలు పడమర దిశకు మళ్లాయి. అక్కడ క్రోధనుడు వేయించిన కొత్త గనులను సమయవేది దురదృష్టవశాత్తూ కనిపెట్టలేకపోయాడు.

చూస్తుండగానే ఓడలు ఫెటఫెటార్భటులతో విడిపోయి, సముద్రంలో కొట్టుకుపోయాయి. వాటిలో ఉన్నవారంతా హాహాకారాలు చేయసాగారు. సముద్రంలో ఓడలు మునిగిపోయినప్పుడు ప్రయాణికుల రక్షణ కోసం చిన్నదోనెలు ఉంచుతుంటారు. దైవికంగా విక్రముని చేతికి అటువంటి దోనె ఒకటి దొరికింది. తెప్పకంటే పెద్దదైన ఆ దోనెలోకి నీరెక్కినా మునిగిపోదు. అతికష్టంమీద అటువంటి దోనెపైకి చేరుకున్న విక్రముడు.. 'ఆహా! కాలం ఎంతలో తారుమారైంది?! జాముకిందట ఓడమీద కూర్చుని, క్రోధనుణ్ని గెలిచే ఉపాయాలు ఆలోచిస్తున్నాను. ఇప్పుడు ఈ దోనెపైకి ఏజలచరమో చేరితే నన్ను నేనే రక్షించుకోలేని స్థితిలో ఉన్నాను. ఇక దేవుణ్ని ధ్యానించడం తప్ప చేయగలిగింది లేదు' అనుకుంటూ ఈశ్వర ధ్యానానికి సంకల్పించాడు.

అలా ఈశ్వర ధ్యానంలో ఉండగా.. అతని మనసులో జగన్మాత రూపం కదలాడింది. ఇది కూడా శుభసూచకమే కాబోలు అనుకుంటూ దోనెను విడిచిపెట్టకుండా కూర్చున్నాడు. రెండుదినాలపాటు అతను అలా సముద్రంపైనే తేలియాడాడు. క్రమంగా అతనికి స్మృతి తప్పింది. మూడోనాటి ఉదయానికి దోనె ఒక తీరానికి కొట్టుకుపోయింది. విక్రమునికి మెల్లిగా తెలివి వచ్చింది. ఓపిక తెచ్చుకుని ఒడ్డుకు చేరుకుని, ఇసుకలో చిన్న చెలమ తవ్వాడు. దానిలో మంచినీరు ఊరింది. ఆ నీటిని కడుపునిండా తాగి, సత్తువ తెచ్చుకున్నాడు. అక్కడ జనసంచారం ఏమీ లేదు.

'దేవుని దయవల్ల నా సోదరులు కూడా ఏదో ఒక ఒడ్డుకు చేరుకుంటే బాగుండును కదా!' అనుకుంటూ తీరంవెంట కొంతదూరం నడుచుకుంటూ పోయాడు. జాము పొద్దెక్కేసరికి అడుగులు తడబడసాగాయి. దొరికిన చెట్లపళ్లను తిని, ఆకలి తీర్చుకున్నాడు. కనుచూపుమేరలో గ్రామాలేవీ కనిపించలేదు. చుట్టూ పరికించి చూడగా.. పడమరగా కొంతదూరంలో నల్లమబ్బుల చాటునుంచి మెరుపుతీగ కనిపించినట్లుగా ఆకుపచ్చని చెట్ల మధ్యలో తళుక్కుమంటూ ఒక బంగారువన్నె కాంతి తోచింది. ఆ కాంతినే ఆధారం చేసుకుని, ముందుకు అడుగువేశాడు. చాలాదూరం నడవగా అతనికి డొంకల మధ్యలో ఒక ఆలయం దర్శనమిచ్చింది. ఆ ఆలయం ఎత్తయిన ప్రహరీతోనూ, శక్తి విగ్రహాలతో కూడిన పెద్దగోపురాలతోనూ ఉన్నది. మూసి ఉన్న తలుపులు లోపల గడియ పెట్టకపోవడం వల్ల కొద్దిగా తోయగానే తటాలున తెరుచుకున్నాయి. తన అదృష్టం ఫలించినదని మురిసిపోతూ.. విక్రముడు విశాలమైన లోపలి ఆవరణలో అడుగుపెట్టాడు. ఆలయానికి బంగారు రేకులపై నగిషీపని చేసినందువల్ల దూరంనుంచే కళ్లకు మిరుమిట్లు గొలుపుతున్నది. అప్పటికి సూర్యాస్తమయం అవుతున్నది. ఆగ్నేయ భాగంలో ఉన్న తటాకంలో స్నానం చేసి, కడుపునిండా ఆ నీటిని తాగాడు. ఆ నీటి మహత్యం ఏమిటో కానీ, పంచభక్ష్య పరమాన్నాలు భుజించినంత తృప్తి, బలం వెంటనే కలిగాయి. 'ఇదేదో దేవభూమిలా ఉంది. మనుషుల సంచారం లేకపోయినా ఇక్కడికి ఎవరో తరచుగా వచ్చి.. ఆ పుష్పలతలకు నీరు పోస్తున్నట్లు, వేదికలు అలికి ముగ్గులు పెడుతున్నట్లు, మంటపాలు తుడుస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది. ఇక్కడ చవిచూసిన పూలవాసన జన్మలో ఎరుగను. ఈ నీరు తాగడంతోనే అంతులేని బలం కలిగింది. ఇది మానససరోవరం కాదు కదా!' అనుకుంటూ ఆలయంవైపు నడిచాడు.

ముఖమంటపం స్ఫటిక శిలామయంగా ఉంది.

స్ఫటికంలోనే మలిచిన ద్వారపాలికా విగ్రహాల చేతులలో తళతళలాడే ఇనుప కత్తులున్నాయి. అప్పటికే బయట చీకటి పడింది. ఆలయం మాత్రం శిల్పాల చేతిలోని మణుల వెలుగుల్లో దేదీప్యమానంగా వెలిగిపోతున్నది.

క్రమంగా అన్ని మంటపాలనూ దాటుకుని, గర్భాలయ ద్వారాన్ని తెరిచాడు విక్రముడు. దివ్యతేజస్సుతో ప్రకాశించే జగన్మాత విగ్రహం దర్శనమిచ్చింది. దేవతా స్వరూపాన్ని చక్కగా పరిశీలించి, ఆమె గాయత్రీదేవి అని నిర్ధారించుకున్నాడు. సముద్రంలో మునిగిపోయే ముందు పరమేశ్వరుణ్ని ధ్యానించగా.. తన మనసులో నిలిచిన దేవత ఈమే అనిపించింది. అనేక స్తోత్రాలతో దేవిని కీర్తించాడు. తాను తెచ్చిన పూలతో అర్చించాడు. కొద్దిసేపటికి తృప్తి చెంది, ముఖమంటపంలోకి వచ్చి కూర్చున్నాడు. సముద్రంలో మునిగిపోయింది మొదలు.. అక్కడికి చేరినంతవరకు జరిగిన గాథ అంతా ఒక కలలా తోచింది అతనికి. మరికొంతసేపటికి..

'ఇదంతా కల కాదు. నేను దోనెపై కూర్చుని ఉండగానే చనిపోయాను. చనిపోయేముందు నా మనసు జగన్మాతపై లగ్నం కావడం వల్ల నాకు సాలోక్యముక్తి కలిగింది. ఇక దేవి సన్నిధిలోనే నిశ్చింతగా గడిపేస్తాను..' అనుకోసాగాడు. అంతా నిశ్శబ్దంగా ఉన్న ఆ సమయంలో దూరంగా ఏవో మాటలు వినిపించాయి. అదిరిపడి లేచి చూశాడు విక్రముడు. పరిశీలించి చూడగా ఆ ధ్వని ఆకాశం నుంచి వస్తున్నట్లు తోచింది.

ఏవో కొన్ని నక్షత్రపుంజాల వలె వెలుగుతున్న ఆకారాలు కళ్లకు మిరుమిట్లు గొలిపాయి. సంస్కృతభాషలో సంభాషించుకుంటూ ఆలయంలోకే వస్తున్న ఆ వెలుగులు.. క్రమంగా దగ్గరయ్యే కొద్దీ వారు మొత్తం నలుగురు దేవకన్యలని విక్రముడు గుర్తించగలిగాడు. వారికంట పడకుండా చటుక్కున ఒక స్తంభం చాటుకు వెళ్లి దాక్కున్నాడు.

## గాలిమేడలు సూడాలని ఉందని అక్బర్ అడిగితే..

# బీర్బల్ భలే తెలిసొచ్చేలా చేశాడు!



ఇది గూడ అకుబర్ బీరుబల్ కతనేనుల్లా! ఒకసారి మాపటీలి బువ్వదిన్నింక బంగ్లమీద గూసొని.. అకుబర్ %--% బీరుబల్ మాట్లాడుకోవట్టింద్రు. ఆ మాటలల్ల హవా మహల్ల (గాలి బంగ్లలు) ముచ్చట అచ్చింది. ఎంటనే.. "గాలి బంగ్లలంటే ఎట్లుంటయి? అవ్వి గట్టనీకి ఎంతైతది?" అంట అడిగిండు అకుబర్. దానికి బీరుబల్.. "హుజూర్! అవి గట్టుడు అందరితోని గాదు. కట్టినా.. అంత అగ్గువల గాదు!" అంట చెప్పిండు. ఇచ్చిత్రం అనిపిచ్చి, అకుబర్ ఎంటనే.. "నాకు గాలిమేడలు సూడాలని కాయిషుగున్నది. ఎంత కర్సు అయినా.. ఎన్కముందాడకు. జల్దిన పని షురూ చేయించు!" అంట ఫర్మానేశిండు. ఇంక అన్నడుగదా!.. "ఒకటి రెండంత్రాలు గాదు.. ఎన్ని అంత్రాలు గట్టస్తె.. అన్ని గట్టు! నీ పేరు, నాపేరు నిలిశిపోవాలె!" అంట చెప్పిండు అకుబర్.

ఆ దినం కెల్లి బీరుబల్ కచేరికి అచ్చుడులేదు. ఆరం పది దినాలైంది. బీరుబల్ ఎందుకు అత్తలేడో అర్సుకొమ్మని చెప్పిండు అకుబర్. 'పనోల్ల కోసం తిరుగుతున్న! ఆళ్లు దొరుకంగనే అచ్చి పాదుషాను కలుస్త!' అంట చెప్పి పంపిండు బీరుబల్. పదిగేనొద్దులకు కచేరికి ఒకాయినెను తోల్కొని అచ్చిండు బీరుబల్. "నీ గాలి బంగ్లలు గట్టుడు ఏడిదాక అచ్చింది?" అంట అడిగిండు అకుబర్. "హుజూర్! గందుకే ఈనెను తీస్కచ్చిన. మీరు కొంచెంసేపు నిమ్మలంగుంటే.. గాలి బంగ్లను సూడచ్చు" అన్నడు బీరుబల్. "అన్నట్టు చెప్పుడు మరిశిన.. మన రాజ్యంల గాలి బంగ్లలు గట్టుట్ల ఈనెను మించిన సిపాయి లేడు!" అని మల్ల చెప్పిండు. "నువ్వు మస్తు పనిమంతునివని బీరుబల్ చెప్తుండంటె.. నువ్వు మామూలోనివి గానట్టె! నీ పేరేంది? ఉరేంది? ఏమేం చేత్తవో చెప్పు!" అన్నడు అకుబర్.

దానికాయినె అంగి అంగి సలాం జేసి.. "హుజూర్! నా గురించి ఏమేం చెప్పాలె!? ఎన్ని చెప్పాలె!? చెప్పుకొంటె తెల్వది. చెప్పితె ఒడువది. నాది పెద్ద కత. మా అవ్వా %--% నాయినకు లేకున్నా.. కోట్లు కర్సు వెట్టి నన్ను పెంచింద్రు. ఇల్లు జాగ లేకున్నా.. మేడల్ల ఉంచింద్రు. మా ఊరికి మస్తుమంది పయిల్వాన్లు అద్దురు. ఏడేండ్లప్పుడే ఆల్లందర్నీ ఓడిచ్చిన! అంబాడేటప్పుడే.. కుస్తీ వట్టుడు నేర్శిన. నా పేరు చెప్తే గజదొంగలు ఉచ్చవోసుకుంటరు. ఇయ్యాల మిమ్ముల్ని ఖుషీ చేసి.. చిన్న జాగీరు దీసుకుందమని అచ్చిన. ఆ జాగీరుతోని ఇంకొన్ని జాగీర్లు జమ జేసుకొని రాజునైత. రాజునైనంక ఆల్లనీల్లను గలుపుకొని, మారాజునైత.. అటెన్క పాదుషానైత!" అంట ఇంకేదో జెప్పవోయిండు. ఎంటనే అకుబర్.. "చల్ ఆపు! ఏందేందో అనాప్ సునాప్ ఒర్రుతున్నవ్! ఉత్త దేడ్ దిమాక్‌గానివి. నువ్వేం గాలి బంగ్లలు కడుతవు!? బీరుబల్.. గీన్నెందుకు దెచ్చినవు? గీడేం గాలి బంగ్లలు కడుతడు?" అంట కోపానికచ్చిండు. గప్పుడు బీరుబల్.. "మాఫ్‌కర్నా హుజూర్! గాలి బంగ్లలు, హవా మహల్లు కట్టుడంటే.. గీ తుపాకి రాముని ముచ్చటే!" అంట అనేటాల్లకు.. అసలు ముచ్చట దెలిశి, అందరు నవ్విండ్లు.

## జరమొచ్చి కచేరీలకు రాని బీర్బల్‌కు

# భలే తమాషా పరీక్ష పెట్టిన అక్బర్



అకుబర్, బీరుబల్ కతలు మీకు ఎరుకే గదా! ఇది అసొంటి కతనే! ఒకపారి పాపం బీరుబల్‌కు జరమొచ్చింది. కచేరీలకు నాలుగైదు దినాలు పోలేదు. బీరుబల్ రాకపోయేటాలకు.. దినాము పొద్దువోలేదు అకుబర్‌కు. ఆల్లనీల్లను అడిగితె.. జరమచ్చింది, గందుకే కచేరీలకు అత్తలేడంట జెప్పింద్రు. తన తాన పనిజేశిన చిన్నప్పటి సోపతాయె! సూసద్దమని ఇంటికి వోయిండు. అకుబర్ పోయెటాలకు నెత్తిమీద తడి బట్ట గప్పుకొని మంచం మీద ఉన్నడు బీరుబల్. అకుబర్‌ను సూడంగనే చేయిలేపి సలాం జేశిండు. నాలుగైదు దినాల సంది తిండి తిప్పలు లేకపోయె వరకు బీరుబల్ పీనుగోలె అయిండు. ఆయినెను సూసి.. మునుపటి క్యాలి ఉందా? లేదా? సూడాలనుకున్నడు అకుబర్. అంతట్లకే దూపయి నీళ్లు తాగనీకి మెల్లగ లేశి, పక్క అర్రలకు పోయిండు బీరుబల్. ఆయినె పోవుడుతోనే.. జేబులకెల్లి రుమాలు దీసి, బీరుబల్ మెత్తకింద వెట్టి.. ఏం దెలువనట్టే గూకున్నడు అకుబర్. నీళ్లు తాగి అచ్చినంక మెత్తమీద తలకాయ వెట్టంగనే.. ఎట్లనో అనిపియ్యవట్టింది బీరుబల్‌కు. అటూఇటూ బొర్రవట్టిండు. ఏడనో కిందమీదైనట్టు అనిపిచ్చింది. ఆయినె ఆపసోపాలు వడుడు సూశి.. "ఏమైంది? గట్ల జేస్తున్నవు" అంట అడిగిండు అకుబర్. "ఇంతట్లకే నా మంచం మీద ఏదో కిందమీదైంది. ఏమైందో తెలుత్తలేదు" అన్నడు బీరుబల్. "ఏ జరమచ్చింది గదా! అట్లనే గొడ్తది. ఏంగాలే!" అంట అన్నడు అకుబర్. "కాదు కాదు. మెత్త కింద ఏదో ఎత్తుగ గొడ్తంది!" అంట శెయ్యి వెట్టిండు. శెయ్యికి రుమాలు తలిగింది. అది దీస్కొని.. "గింత శిన్న బట్టముక్క ఆడ వెడితె.. నీకు ఎట్ల తెలిశింది?" అంట అడిగిండు అకుబర్. దానికి బీరుబల్.. "హుజూర్! జరం నా పెయ్యికి అచ్చింది గని.. నా మనసుకు గాదు గదా!" అంట అనంగనే.. "కావాల్ననే పరీచ్చవట్టి సూద్దామని వెట్టిన!" అంట అన్నడు అకుబర్.

జనశక్తి

శనివారం
ఆగస్టు 24, 2024

## ఎడిటోరియల్

# పారిశ్రామిక భద్రత ఎండమావేనా?



ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో బుధవారం ప్రమాదం సంభవించి 17 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం తీరని విషాదం. ఈ రాష్ట్రంలో దశాబ్దకాలం తరువాత జరిగిన భారీ ప్రమాదం ఇదే. ఎసెన్షియా కంపెనీలో రసాయనం లీకయి, ఎలక్ట్రిక్ ప్యానల్‌పై ద్రావకం పడడంతో అత్యధిక ఉష్ణోగ్రతతో సాల్వెంట్ మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని చెబుతున్నారు. ఆంధ్రలో ముఖ్యంగా విశాఖ పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక ప్రమాదాలు గత కొన్నేళ్లుగా సంభవిస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదనడానికి ఇప్పటి ప్రమాదం ఒక ఉదాహరణ. 1997లో విశాఖ హెచ్‌పిసిఎల్ రిఫైనరీలో ప్రమాదం సంభవించి 60 మంది చనిపోయారు. 2012లో విశాఖ స్టీల్ ప్లాంట్‌లో విస్ఫోటనం సంభవించి 19 మంది చనిపోయారు.

013లో హెచ్‌పిసిఎల్‌లో పేలుడుకు 28 మంది బలయ్యారు. 2020లో విశాఖ ఎల్‌జి పాలిమర్స్‌లో సెరీన్ వాయువు లీకై 12 మంది చనిపోయారు. 2020లో విశాఖ హిందుస్థాన్ షిప్‌యార్డులో క్రేన్ విరిగి కుప్పకూలి 11 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. విశాఖ సమీపాన పరవాడలో లారస్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదానికి నలుగురు మృతి చెందారు. ఈ విధంగా గత దశాబ్ద కాలంలో విశాఖ పరిశ్రమల్లోనే అత్యధికంగా ప్రమాదాలు జరగడం శోచనీయం. ముఖ్యంగా రసాయన పరిశ్రమల్లో ఆయా రసాయనాలు ఎంతటి ప్రమాదకరమైనవో అంచనా వేయకుండా పరిశ్రమల్లో వినియోగించడం, నిల్వ చేయడం జరుగుతోంది. ప్రమాదాలు జరిగినప్పుడు ఏయే చర్యలు తీసుకోవాలో కొన్ని పరిశ్రమల్లో పాటించడం లేదు. ఉదాహరణకు 2020 మేలో ఎల్‌జి పాలిమర్స్ ప్లాంట్‌లో సెరీన్ వాయువు లీకైనప్పుడు 12 మంది చనిపోయారు. ఆ సమయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆధ్వర్యంలో సంయుక్త పర్యవేక్షణ కమిటీ ఏర్పాటైంది.ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్షం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని నివేదిక వెల్లడించింది. ఫ్యాక్టరీలో ఎయిర్ కండిషనర్లు, అత్యధిక ఉష్ణోగ్రతలు, రసాయనాలపై తీవ్రమైన ఒత్తిడి తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని నిపుణులు సూచించారు. 2022 అక్టోబర్‌లో ఆ రాష్ట్ర ప్రభుత్వం నూతన భద్రతా ప్రమాణాలను అమలులోకి తెచ్చింది. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు గత కొన్నేళ్లుగా భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నా సరిగ్గా అమలు కావడం లేదు. 2020 మే నుంచి 2021 జూన్ వరకు దేశంలోని రసాయన, గనుల పరిశ్రమల్లో 116 ప్రమాదాలు జరిగి 230 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. కొవిడ్ 19 లాక్‌డౌన్ ఆంక్షలు ఎత్తివేసిన తరువాత పరిశ్రమలు తిరిగి పని చేయడం ప్రారంభమై 2020 మే నుంచి డిసెంబర్ వరకు 64 ప్రమాదాలు జరిగి 118 మంది కార్మికులు మృతి చెందారు. 2021 జనవరి నుంచి జూన్ వరకు పరిశ్రమల్లో 52 ప్రమాదాలు జరిగి, 117 మంది కార్మికులు మృతి చెందారు. 142 మంది గాయపడ్డారు. ఇవన్నీ మీడియా కథనాలు, కార్మిక సంఘాల నుంచి అందిన సమాచారం బట్టి తేలిన గణాంకాలు.వాస్తవానికి మృతుల సంఖ్య ఇంకా ఎక్కువ ఉండవచ్చు. దేశంలో పారిశ్రామిక ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగించే సమస్య. అయినా ఈ ప్రమాదాలు సరిగ్గా నమోదు కావడం లేదు. మెటీరియల్స్, పరికరాలు, ఎక్విప్‌మెంట్, పని వాతావరణం, ఉద్యోగం, ఉద్యోగం చేసే విధానాలు, తదితర అంశాలతో కూడిన భద్రత కల్పించడంలో ప్రభుత్వం,యాజమాన్యాలు, కార్మికుల సమన్వయ భాగస్వామ్యం దోహదం చేస్తుంది. ఇందులో అంచెలంచెల ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టవలసి ఉంటుంది. కానీ ఈ విషయంలో వ్యవస్థలో లోపాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న పారిశ్రామిక భద్రతా చట్టాలు వందేళ్ల క్రితం నాటివి. ఇవి ఆయా పరిశ్రమలకు భద్రత కల్పిస్తాయి.కార్మికుల జీవితాలకు హామీ కల్పిస్తాయి. కానీ ఈ విషయంలో ఇంకా ఆందోళన చెందవలసిన పరిస్థితి కొనసాగుతోంది. ఇటీవల దేశంలో 139 పారిశ్రామిక ప్రమాదాలు సంభవించి 259 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, 560 మంది గాయపడ్డారని నేషనల్ డైజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌ఎండిఎ) వెబ్‌సైట్ పేర్కొంది. ఈ పారిశ్రామిక ప్రమాదాలు ఎందుకు ఎలా జరుగుతున్నాయో, దీనికి మూలకారణాలేమిటో సమగ్రంగా విశ్లేషించడానికి కేంద్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించవలసి ఉంది.

# యూరప్ నెత్తుటి మరకల చరిత్ర



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సాధారణంగా 1947 నుంచి ఇప్పటి వరకు మనం సాధించిన వాటి గురించి మదింపు చేసుకుంటూ వుంటాం. ఈసారి భారతదేశం గురించి కాకుండా యూరప్ గురించి మాట్లాడుకుందాం. గుప్పెడు యూరపు దేశాలు దాదాపు ప్రపంచమంతటినీ ఎలా తమ నియంత్రణలోకి తీసుకోగలిగాయో మాట్లాడుకుందాం.వలస సామ్రాజ్యాలు ఏర్పడడానికి ముందు, ప్రపంచంలో ఇండియా, చైనాలే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు. ఇదేం పెద్ద ఆశ్చర్యం కాదు. ఎందుకంటే అప్పుడు ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం వాటా 90 శాతం. ప్రపంచంలో వ్యవసాయంలో ఉండే జనాభాలో సగం మంది ఈ రెండు దేశాల్లోనే ఉండేవారు. ప్రపంచంలో ఉన్న కులీన వర్గాల వారందరికీ వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు ఇండియా నుంచి వెళితే, సిల్కు, పింగాణి చైనా ఎగుమతి చేసేది. ఇండియా, చైనాలకు బంగారం, వెండి ఇచ్చి ఈ కొనుగోళ్లు చేసేవారు. దీంట్లో ఒక ఆర్థిక సమతుల్యత కూడా చేకూరేది.

ఆసియాతో యూరప్‌కు ఉన్న ఇటువంటి సంబం ధాలలో మార్పులు వచ్చింది 18–19 శతాబ్దాలలోనే. అంతవరకు ప్రధాన ఉత్పత్తి దేశాలుగా, ప్రధాన ఎగుమతి దేశాలుగా ఆసియా ఉండేది. కానీ, ఆ తరువాత, ముడి సరుకుల్ని యూరప్‌కు పంపి, అక్కడ ఉత్పత్తి అయిన సరుకుల్ని, దిగుమతి చేసుకొనే చేసే దేశాలుగా ఇవి మారాయి.యూరప్‌లో వెయ్యేళ్లుగా చీకటి కాలం ఉందని, తరువాత ఒక పెద్ద వికాసం వచ్చిందని, పునరుజ్జీవనం జరిగిందని, దాని నుంచి శాస్త్రీయ ఆలోచనలు బయలు దేరాయని, పర్యవసానంగా పారిశ్రామిక విప్లవం జరిగిందని, యూరప్ ప్రాభవానికి ఇది కారణమని, ఇదో మేధో విప్లవమని యూరోపియన్ చరిత్రకారులు అంటూ ఉంటారు. అయితే, ఇదంతా శాస్త్ర సాంకేతికాల గురించి వారే రాసుకున్న సాంప్రదాయక చరిత్ర. వెయ్యేళ్ల నాటి గ్రీకు నాగరికతతో, ఏ సాదృశ్యం లేకపోయినా, దానికి, దీనికి ముడి వేస్తారు. నిజానికి యూరప్‌కు గ్రీసు ఒక చివరన ఉంటే, పశ్చిమ యూరపు మరో చివర్న ఉంటుంది.యూరప్‌లో వచ్చిన చీకటి యుగం ప్రభాతం ఇతర ఖండాల మీద పడలేదని లోతుగా అధ్యయనం చేసిన చరిత్రకారులు ఇప్పుడు అంగీకరిస్తున్నారు. వ్యవసాయంలో, వస్తు ఉత్పత్తిలో అవసరమైన జ్ఞానాలు ఆసియాలో అభివృద్ధి చెందుతూనే ఉన్నాయి. పశ్చిమాసియా, టర్కీ, మధ్య ఆసియా, చైనా, భారత దేశాలు విజ్ఞానానికి కేంద్రాలుగా ఉన్నాయి. యూరోప్ చీకటి యుగాల ప్రభావం వాటికి సోకలేదు.'ది జర్నల్ ఆఫ్ ద అమెరికన్ సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ సైన్స్' అనే ప్రసిద్ధ పత్రిక, ఈ మధ్య ఒక విషయం చెప్పింది. గత 500 సంవత్సరాలలో, కేవలం ఎనిమిదంటే ఎనిమిది యూరోపియన్ దేశాలు–ఇంగ్లాండు, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, జర్మనీ, ఇటలీ, బెల్జియం, స్పెయిన్–ప్రపంచంలో 68 శాతాన్ని, తమ వలసల కింద మార్చుకున్నాయని చెప్పింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక మూలన ఉన్న ఈ దేశాలు 16, 18 శతాబ్దాలకంతా, పెత్తనం చేసే దేశాలుగా మారి పోయాయి. ఆ వ్యాసం, సైన్స్ మీద వలసవాద ప్రభావం గురించి చెబుతూ ఇప్పటికైనా విజ్ఞానం, వలస ప్రభావాల నుండి స్వేచ్ఛ పొందాలని అంటుంది. చరిత్ర తెలుసుకోవడం వరకే కాక, మళ్లీ ఇంకోసారి మనం వలస దేశంగా మారకూడదనుకుంటే, ఈ పెత్తనం ఎలా సాధ్యమైందో అర్థం చేసుకోవాలి.యూరప్ చరిత్రలో ఆవిష్కరణల కాలాన్ని పరిశీలిద్దాం. ప్రపంచాన్ని అన్వేషించడానికి బయలుదేరిన సాహసికుల కాలంగా దీన్ని వర్ణిస్తారు. కానీ నిజానికి జరిగిందేమిటి? చక్కెర, సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు, పట్టు తదితరాలకు అరబ్ ప్రపంచంలో ఉండే ఆకర్షణను యూరోపియన్ దేశాలు (ముఖ్యంగా పశ్చిమ యూరోప్) క్రూసేడుల కాలంలోనే గ్రహించాయి. కానీ చైనాకు భూమార్గాన్ని (సిల్క్ రూట్), భారత దేశానికి, దక్షిణ తూర్పు ఆసియా ద్వీప దేశాలకున్న సముద్ర మార్గాన్ని (స్పైస్ రూట్) అరబ్బులే నియంత్రిస్తున్నారు. కాన్‌స్టాంటినోపుల్‌ను ఒట్టమాన్ సామ్రాజ్యం ఆక్రమించుకున్న తరువాత, భారతదేశానికి మరో సముద్ర మార్గం కనుక్కోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇదే కొలంబస్‌ను, వాస్కోడిగామానూ ప్రేరేపించింది.అయితే కొలంబస్ అనుకోకుండా అమెరికాను కనుగొన్నాడు. దీంతో, కొలంబస్ సముద్ర యాత్రకు ధన సహాయం చేసిన స్పెయిన్ ఇక ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలు రెండూ, తనవే అని ప్రకటించుకున్నది. అయితే ఈ విషయంలో స్పెయిన్ కూ పోర్చుగల్‌కూ తగాదా వచ్చింది. వాటికన్ జోక్యం చేసుకొని 1494లో, ఈ రెండు దేశాల మధ్య సంధి కుదిర్చింది. బ్రెజిల్‌తో సహా ఎక్కువ భాగం అమెరికా ఖండం, స్పెయిన్‌కు చెందేట్టు, ఆఫ్రికా ఆసియాలు పోర్చుగల్‌కు చెందేట్టు పంచుకున్నారు. పోప్ ఆశీస్సులతో ఈ రెండు దేశాలు, ఇంకెవరితో సంబంధం లేకుండా తమకు తామే, ప్రపంచాన్ని పంచుకున్నాయి. ఈ ఒప్పందం ప్రభావం, ముఖ్యంగా స్థానిక జాతుల ప్రజలపై పడింది. వారికి ఏ హక్కులూ లేకుండా పోయాయి. ఎవరైనా ప్రతిఘటిస్తే, వారి భూములను లాక్కున్నారు. వారిని బానిసలుగా మార్చు కొన్నారు. లేదా చంపేశారు. అమెరికన్ కోర్టులు ఇప్పటికీ ఈ ఒప్పందాన్ని, భూ హక్కుల సమస్య వచ్చినప్పుడు ప్రస్తావిస్తూ ఉంటాయి.

అయితే ఒక ప్రశ్న ఏమిటంటే, ఈ యూరోపియన్ ఆక్రమణదారులను స్థానిక ప్రజలు ఎందుకని అడ్డుకోలేక పోయారు? ఎప్పుడో క్రీస్తుపూర్వం 20 వేల సంవత్సరాల నాడు, మంచుతో గడ్డకట్టిన బేరింగ్ జలసంధిని దాటుకొని, ఆసియా నుండి ఆనాటి జనం అమెరికాకి వెళ్లారు. వారు పెద్ద పెద్ద సామ్రాజ్యాలు, పెద్ద పెద్ద నగరాలు నిర్మించగలిగారు కానీ, కొన్ని ముఖ్యమైన విషయాలలో వెనుకబడ్డారు. అదే ఆ నాగరికతలను దెబ్బతీసింది. ఉదాహరణకు ఆ ఖండాలలో బరువులు మోసే, బళ్ళు లాగే మచ్చికైన పశువులు లేవు. గుర్రాలు, ఒంటెలు, ఆవులు, గాడిదలు అక్కడ లేవు. వారికి ఇనుప పరికరాలు, ఆయుధాలు కూడా లేవు. అప్పటికే ప్రపంచంలో తుపాకులు, తుపాకీ మందు వాడకంలో ఉన్నాయి. నాటి స్పానిష్ ఆక్రమణదారులు చేసిన విధ్వంసానికి గుర్తుగా, మాయన్, ఇంకా ఎజ్ టెక్, ఓల్ మెక్ నాగరికతలలోని నగరాల శకలాలు ఇప్పటికీ సాక్ష్యంగా ఉన్నాయి.స్థానిక ప్రజల నుండి వెండి, బంగారాన్ని కొల్లగొట్టడమే కాదు, బొలీవియా, మెక్సికోలలో పెద్ద ఎత్తున బంగారు, వెండి గనులు ఉన్నాయని స్పానిష్ దురాక్రమణదారులు తెలుసు కున్నారు. ప్రపంచంలో ఉండే వెండిలో 80 శాతం, ఈ మీసో అమెరికా నుండే వస్తుందనే విషయం, అప్పటికి ఇంకా పూర్తిగా తెలియదు. కానీ స్పెయిన్ చేసిన యుద్ధాలకు అవసరమైన, డబ్బు ఈ వెండి ద్వారానే వచ్చింది. యుద్ధ నౌకలను కొనడానికి, తుపాకులను, తుపాకీ మందును కొనటానికి ఈ డబ్బే వాడారు. ఈ వెండి గనులపై పెత్తనం ఉంది కాబట్టే, తనకు ఏది అవసరమైతే అది ఇతర దేశాల నుంచి స్పెయిన్ కొన్నది. అంతేకానీ సొంత పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం కూడా వారికి రాలేదు. ఇండియా నుండి, దక్షిణ తూర్పు ఆసియా నుండి, చైనా నుండి వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, పట్టు, పింగాణి కొనడానికి కూడా స్పెయిన్ ఈ డబ్బే వాడింది.సముద్ర మార్గాల నియంత్రణలో కూడా మార్పు వచ్చింది. పోర్చుగీసు నావికుడు వాస్కోడిగామా భారతదేశం చేరడానికి ఇంకో సముద్రమార్గం కనుగొన్నాడు. దక్షిణాఫ్రికా కొసన ఉండే గుడ్ హోప్ ద్వీపాన్ని చుట్టుకొని వచ్చే దారి అది. దీంతో ఒట్టమాన్‌లకు, అరబ్బులకు ఆసియా వాణిజ్యంపై ఉండే పట్టు సడలింది. భారత్, చైనా లాంటి దేశాలు తమ సమీప సముద్రాలను పట్టించుకోలేదు. దీంతో ఈ సముద్ర మార్గాలను, యూరోపియన్లు తమ నియంత్రణలోకి తీసుకోవడం ప్రారంభించారు. ఆఫ్రికా బానిసలను గనుల్లో ఉపయోగించి వెండిని తీయడం, ఆసియా వ్యాపారాలకు దాన్ని వాడటం, సముద్రాలపై పట్టు సాధించడం,– పశ్చిమ యూరోపియన్ ఆధిపత్యానికి మార్గం సుగమం చేసింది. గమనించాల్సిన విషయం ఏమిటంటే, సముద్రాలపై ఆధిపత్యం, వెండి గనుల ఆక్రమణలు లాంటివేవీ వైజ్ఞానిక అంశాలు కాదు. లేదా ఇతర దేశాల కన్నా ఉన్నతమైన సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండటమూ కాదు. అయితే పశ్చిమ దేశాల ఆధిపత్యం తలెత్తడానికి మూలం ఎక్కడుంది? అమెరికా ఖండాన్ని, కాకతాళీయంగా కనుక్కోవడం ఒక కారణమైతే, అక్కడ ఉండే స్థానిక నాగరికతలకు, వీరిని ఎదుర్కొనే మిలిటరీ సాంకేతికత లోపించడం మరో కారణం. నిజానికి విజ్ఞాన శాస్త్రంలో కానీ, గణితంలో కానీ ఈ మీసో అమెరికన్ నాగరికతలు మంచి పురోగమనాన్నే సాధించాయి. ఖగోళ విజ్ఞానంలో, గణితంలో వారికి యూరోపియన్ల కంటే ఎక్కువ తెలుసు. వారి నగరాలతో పోలిస్తే, పశ్చిమ యూరోపియన్ నగరాలు చాలా ప్రాథమికమైనవి. కానీ వారికి తుపాకులు, ఉక్కు, గుర్రాలు లేవు. దీంతో సైనికంగా వారు యూరోపియన్లతో సరితూగలేక పోయారు. ఈ సైనిక దురాక్రమణలు నాగరికతలను నిర్మూలించడం, ఊచకోతలకు పాల్పడటం మాత్రమే కాదు. వారు వశపరచుకున్న వెండి గనులు ఒక గ్లోబల్ వాణిజ్య వ్యవస్థను సృష్టించాయి. ఈ వ్యవస్థను తనకు అనుకూలంగా మార్చుకొని, యూరప్ మిగిలిన దేశాలపై తన పట్టు బిగించింది. యూరప్ ఆధిపత్యానికి కావాల్సిన ఆర్థిక వనరులను ఈ గనులు సరఫరా చేశాయి. భూఖండాలపై ఆధారపడిన దేశాలు తమ సమీప సముద్రాలను నిర్లక్ష్యం చేయడంతో, ప్రపంచ వాణిజ్యమే కాక, సైనిక ప్రయోజనాల కోసం సముద్రాలపై ఆధిపత్యాన్ని కొన్ని యూరోప్ దేశాలు తమ చేతుల్లోకి తీసుకున్నాయి. వలసలను విస్తరించుకున్నాయి. యూరోపియన్ వలస సామ్రాజ్యాల ఆవిర్భావం ఇలా జరిగింది. కేవలం ఎనిమిది దేశాలు ప్రపంచాన్ని దోచిన నెత్తుటి చరిత్ర ఇది.

# భావోద్వేగాలు కొంత వరకే...

ఎమోషనల్ పాలిట్రిక్స్‌తో తమకు జరిగే లాభమేమీలేదని మన దేశ ఓటర్లు గ్రహించారు. ఓటర్ల తీర్పుతోనైనా ఎమోషనల్ రాజకీయాలు నడిపే పార్టీలు తీరు మార్చుకోవాలన్న సంకేతం స్పష్టంగా వెలువడితే బిజెపి మాత్రం తన పాత పంథాలోనే కొనసాగే ప్రయత్నం చేస్తోంది. దీనికి కారణం బిజెపి వద్ద ఓ విజన్ లేకపోవడమేనన్నది బహిరంగ సత్యం. ఎందుకంటే హిందుత్వ అనే ఎమోషన్ అజెండాతో దేశంలో బిజెపి రాజకీయంగా ఎదిగింది. సొంతంగా సంపూర్ణ మెజారిటీతో కేంద్రంలో రెండు పర్యాయాలు అధికారం చేపట్టింది. ఎమోషనల్ రాజకీయాలతో కాసులు రాలవు. అవి ప్రజల ఆకలి తీర్చవు అన్నది గ్రహించడానికి పదేళ్ల సమయం మాత్రం పట్టింది. దేశ ప్రజలు ఎమోషనల్ పాలిట్రిక్స్‌కు చమరగీతం పాడగా ఇపుడు ఏం చేయాలో పాలుపోని పరిస్థితుల్లో మన దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు కొట్టుమిట్టాడుతున్నాయి.ారతీయులు ఎమోషనల్ అంశాలకే ప్రాధాన్యత ఇస్తారు అన్నముద్ర వేసిన రాజకీయ నేతలకు చెంపపెట్టు లాంటి జవాబు ఇచ్చారు మన దేశ ఓటర్లు. గత కొంత కాలంగా అంటే దశాబ్ద కాలంగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎమోషనల్ పాలిట్రిక్స్ మొదలైంది. వీటికి ప్రజల ఆశీర్వాదం కూడా లభించింది. దీంతో కేంద్రంలో మోడీ సర్కార్ రెండు పర్యాయాలు సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి రాగా తెలుగు రాష్ట్రాలలో కూడా ఇదే ఎమోషనల్ పాలిట్రిక్స్ బాగా పని చేసింది.

కానీ మన దేశ ఓటర్లు ఎంతగా ఎమోషనల్‌కు కనెక్ట్ అయ్యారు అంతే తీవ్రంగా వాటికి వ్యతిరేకంగా స్పందించారు. ఎమోషనల్ పాలిట్రిక్స్ సామాన్యుడి కడుపు నింపదు. వారి సమస్యలను పరిష్కరించదు. వారి ఉన్నతికి దోహదపడదు అన్నది గ్రహించడానికి ఎక్కువ సమయం కూడా పట్టదు. ఇపుడు దేశంలో అదే జరిగింది.ఎమోషనల్ పాలిట్రిక్స్‌తో తమకు జరిగే లాభమేమీలేదని మన దేశ ఓటర్లు గ్రహించారు. ఓటర్ల తీర్పుతోనైనా ఎమోషనల్ రాజకీయాలు నడిపే పార్టీలు తీరు మార్చుకోవాలన్న సంకేతం స్పష్టంగా వెలువడితే బిజెపి మాత్రం తన పాత పంథాలోనే కొనసాగే ప్రయత్నం చేస్తోంది. దీనికి కారణం బిజెపి వద్ద ఓ విజన్ లేకపోవడమేనన్నది బహిరంగ సత్యం. ఎందుకంటే హిందుత్వ అనే ఎమోషన్ అజెండాతో దేశంలో బిజెపి రాజకీయంగా ఎదిగింది. సొంతంగా సంపూర్ణ మెజారిటీతో కేంద్రంలో రెండు పర్యాయాలు అధికారం చేపట్టింది. ఎమోషనల్ రాజకీయాలతో కాసులు రాలవు.

అవి ప్రజల ఆకలి తీర్చవు అన్నది గ్రహించడానికి పదేళ్ల సమయం మాత్రం పట్టింది. దేశ ప్రజలు ఎమోషనల్ పాలిట్రిక్స్‌కు చమరగీతం పాడగా ఇపుడు ఏం చేయాలో పాలుపోని పరిస్థితుల్లో మన దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ విషయానికి వస్తే ఎమోషనల్ కనెక్షన్‌తోనే మోడీ అయినా కెసిఆర్ అయినా చాలా కాలం రాజకీయాలు చేశారు.

ఒకే సమయంలో కేంద్రంలో నరేంద్ర మోడీ, తెలంగాణలో కెసిఆర్ అధికారంలోకి వచ్చారు. ఇద్దరూ రెండు సార్లు గెలిచారు. అయితే మూడవసారి కెసిఆర్ ఓటమి చెంది ప్రతిపక్షానికి పరిమితం అయితే బిజెపి మాత్రం సొంతంగా మెజారిటీ రాని నేపథ్యంలో మిత్రుల మీద ఆధారపడి అధికారాన్ని దక్కించుకున్నది. ఇక ఎమోషనల్ కనెక్షన్‌తోనే మోడీ అయినా కెసిఆర్ అయినా చాలా కాలం రాజకీయాలు చేస్తూ వచ్చారు.

ఎప్పటికప్పుడు ప్రజలలో ఎమోషనల్‌ను రగిల్చి వారు వరస విజయాలను దక్కించుకొన్నారు. ఇటీవల కాలంలో కెసిఆర్ అయితే ఓటమి చెంది విపక్షనేతగా ఉన్నారు.బొటాబొటి మెజారిటీతో మిత్రుల సహకారంతో కేంద్ర గద్దెనెక్కినా కూడా మోడీకి మాత్రం అపజయాలు ఎదురవుతున్నాయి. ఇటీవల జరిగిన 13 అసెంబ్లీ సీట్ల ఉప ఎన్నికల్లో కేవలం రెండు సీట్లు మాత్రమే బిజెపి దక్కించుకుంది. దీని కంటే ముందే 2024 సార్వత్రిక ఎన్నికల్లోనే నరేంద్ర మోడీకి కన్నులొట్టబోయిన చందంగా లోక్‌సభ ఎన్నికల ఫలితాలొచ్చాయి. సాధారణ మెజారిటీని సైతం అందుకోలేని విధంగా బిజెపి పరిస్థితి తయారైంది. దాంతో తెలుగుదేశం అధినాయకుడు చంద్రబాబు, బీహార్‌కి చెందిన జెడి(యు) అధినేత నితీశ్ కుమార్‌ల సహకారంతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

తెలంగాణలో చూసుకుంటే కెసిఆర్‌కి రెండు సార్లు కలసివచ్చిన తెలంగాణవాదం భావజాలం సెంటిమెంట్ అంతా కూడా ఒక్కసారిగా ఎగిరిపోయింది.అందుకే 2023 చివరిలో జరిగిన ఎన్నికల్లో కెసిఆర్ ఓటమి పాలు అయ్యారు. ఇక ఎపి విషయానికి వస్తే వైఎస్సార్ అనే సెంటిమెంట్ గట్టిగా పని చేయడంతో జగన్ ఎపికి ఒకసారి సిఎం అయ్యారు. అది కాస్తా 2024 ఎన్నికల్లో గాయబ్ కావడంతో జగన్ సైతం మాజీ సిఎం కావాల్సి వచ్చింది. ఇక ఇపుడు జాతీయ స్థాయిలో ఉప ఎన్నికల ఫలితాలు చూసినా సెంటిమెంట్లు ఏవీ లేవు కేవలం అభివృద్ధిని చూసే ప్రజలు ఓటు వేస్తున్నారు అని అర్థం అవుతోంది.ఈ నేపథ్యంలో ప్రజలకు హిందుత్వ సెంటిమెంట్‌తో టచ్‌లోకి వచ్చిన బిజెపికి 2024 ఎన్నికల ఫలితాలు కాని, తాజా ఉప ఎన్నికల ఫలితాను చూస్తే ఆ పార్టీకి మున్ముందు ఎమోషనల్ పాలిట్రిక్స్ వర్కట్ అవ్వదు అని స్పష్టంగా కనిపిస్తోంది. బిజెపి నమ్ముకున్న సెంటిమెంట్, అలాగే ఆ పార్టీ మొదటి నుంచి తన సీట్ల సంఖ్యను పెంచుకుంటూ వస్తున్న అమ్ములపొదిలోని అస్త్రం కానీ ఈసారి పని చేయడం లేదు. దేశంలో మెజారిటీ ప్రజలు మైనారిటీలు అంటూ ఎంతగా గొంతు చించుకున్నా కూడా ఓట్లు రాలడం లేదు. అదే సమయంలో రామాలయం నిర్మాణం జరిపిన అయోధ్యలోనూ బిజెపి ఓటమి పాలు కావడం చూస్తే బిజెపి ఎమోషనల్ పాలిట్రిక్స్‌కు ఇక కాలం చెల్లిందనే చెప్పాలి.ఇక తెలంగాణాలో చూస్తే తెలంగాణ వాదం ముందు ఏది అయిన బలాదూర్ అన్న అంచనా ఉండేది. దాని ముందు ఎంతటి బడా పార్టీలు వచ్చినా ఓటమి చెందేవి. మన తెలంగాణ అంటూ జనంలో ఎమోషన్స్‌ని రగిలించి సొమ్ము చేసుకున్న తీరు కూడా బిఆర్ఎస్ ఎదుగుదలలో స్పష్టంగా కనిపించింది. ఇక ఎదురు లేదు అన్న పరిస్థితుల నుంచి బిఆర్ఎస్ ఓడి ఇపుడు రాజకీయ ఉనికి కోసం పాకులాడుతోంది.

ఎపిలో చూస్తే వైఎస్సార్ అన్న మూడు అక్షరాలు సెంటిమెంట్‌గా మారి వైసిపి రాజకీయ ప్రయాణానికి కావాల్సినంత బూస్ట్ ఇచ్చింది. దాంతోనే ఇంతింతై అన్నట్లుగా ఎదిగి వైసిపి 151 సీట్లతో అధికారం చేపట్టింది. అయితే 2024లో చూస్తే కేవలం 11 అసెంబ్లీ సీట్లకే పరిమితం కావడం అంటే సెంటిమెంట్ అన్నది పూర్తిగా కరిగిపోయింది.సహజంగా ఈ దేశవాసులు సెంటిమెంట్‌కి ఎక్కువగా ఆకర్షితులు అవుతారు.ది రాజకీయ పార్టీలకు పెట్టుబడిగా ఉంటూ వస్తోంది. అయితే దానినే పదే పదే ప్రయోగిస్తే వికటిస్తుందన్న సత్యాన్ని 2024 ఫలితాలు దేశ వ్యాప్తంగా చాటి చెప్పాయి. ఎంతసేపూ సెంటిమెంట్ అంటూపోతే అభివృద్ధి అవసరం లేదా అన్నది జనం నుంచి వస్తున్న జవాబు.అందుకే ఈసారి జనాలు ఎమోషన్స్‌కి అసలు ఏ మాత్రం పడిపోలేదు. వాస్తవిక దృక్పథంతో అన్నీ ఆలోచించి ఓట్లు వేశారు.

ఈ వాస్తవం రాజకీయ పార్టీలకు తెలిసినా ఏ అస్త్రంలేని బిజెపి మాత్రం మళ్లీ తన పాత హిందూ ఎమోషనల్ అజెండాను పట్టుకొని ఊగే ప్రయత్నం చేస్తోంది. సెక్యులర్ పార్టీలుగా తమకు తాము చెప్పొకొనే టిడిపి, జెడి(యు) వంటి వారి సహకారంతో ప్రభుత్వం ఏర్పాటు చేసినా తన మత అజెండాను మాత్రం బిజెపి మార్చుకోవడంలేదు. ఈ క్రమంలోనే ఇటీవల వక్ఫ్ చట్టం మార్పు కోసం మోడీ సర్కార్ ప్రయత్నం చేయడమే.

# ఆ పథకంలో పెట్టుబడితో బోలెడు పన్ను ప్రయోజనాలు.. సమయమే కీలకం



భారతదేశంలో ఇటీవల కాలంలో పెట్టుబడిదారుల ఆలోచనలు మారాయి. ముఖ్యంగా పన్ను ప్రయోజనాలను అందించే సాంప్రదాయ పెట్టుబడులతో మ్యూచువల్ ఫండ్స్ వంటి పథకాల్లో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈక్విటీ మార్కెట్ల శక్తిని పెంచుతూ మీ పన్ను భారాన్ని తగ్గించుకోవడానికి సమర్థవంతమైన మార్గంమని నిపుణులు చెబుతున్నారు.

భారతదేశంలో పన్ను ఆదా చేసే మ్యూచువల్ ఫండ్‌లు ప్రధానంగా ఈక్విటీ-లింక్డ్ సేవింగ్స్ స్కీమ్‌లను ఇటీవల కాలంలో ప్రజలు అధికంగా ఇష్టపడుతున్నారు. ఇవి ప్రధానంగా ఈక్విటీ, ఈక్విటీ-సంబంధిత సాధనాలలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్లు, 1961 ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలను అందిస్తాయి. ఈ నేపథ్యంలో ఈఎల్ఎస్ఎస్ పథకం గురించి మరిన్న వివరాలను తెలుసుకుందాం.

ఈఎల్ఎస్ఎస్ స్కీమ్‌లో ప్రయోజనాలు ఇవే

ఈఎల్ఎస్ఎస్‌లో పెట్టుబడులు పాత పన్ను విధానంలో సెక్షన్ 80సీ కింద రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. దాదాపు ఇది మీకు సంవత్సరానికి రూ. 46,800 వరకు పన్నులను ఆదా చేయడంలో సహాయపడుతుంది అయితే ఈఎల్ఎస్ఎస్ తప్పనిసరిగా 3 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని కలిగి ఉంటుంది. ఈఎల్ఎస్ఎస్ ఫండ్‌లు ప్రధానంగా ఈక్విటీలలో పెట్టుబడి పెడతారు. అందువల్ల అధిక రాబడికి అవకాశం కల్పిస్తాయి. అయినప్పటికీ మార్కెట్ అస్థిరత కారణంగా అవి అధిక నష్టాలతో కూడా వస్తాయి. పెట్టుబడి విషయంలో మీ ఆర్థిక లక్ష్యాల ఆధారంగా వృద్ధి, డివిడెండ్ ఎంపికల మధ్య ఎంచుకోవచ్చు. గ్రోత్ ఆప్షన్ లాభాలను మళ్లీ పెట్టుబడి పెడుతుంది, డివిడెండ్ ఎంపిక కాలానుగుణ చెల్లింపులను అందిస్తుంది.


ఆర్థిక సంవత్సరంలో రూ. 1 లక్ష కంటే ఎక్కువ దీర్ఘకాల మూలధన లాభాలు పన్ను పరిధిలోకి వస్తాయిఈఎల్ఎల్ఎస్ఎస్ ఫండ్స్‌లో పెట్టుబడి ఇలాడైరెక్ట్ ప్లాన్ ద్వారా మ్యూచువల్ ఫండ్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా నేరుగా పెట్టుబడి పెట్టండి, ఇది తక్కువ వ్యయ నిష్పత్తులను కలిగి ఉంటుంది.అలాగే రెగ్యులర్ ప్లాన్ అధిక వ్యయ నిష్పత్తిని కలిగి ఉండే బ్రోకర్ లేదా డిస్ట్రిబ్యూటర్ వంటి మధ్యవర్తి ద్వారా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. మీరు ఈఎల్ఎల్ఎస్ ఫండ్‌లో రూ. 1.5 లక్షలు పెట్టుబడి పెడితే, సెక్షన్ 80సీ కింద మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ. 1.5 లక్షలు తగ్గుతుంది. మీరు 30% పన్ను పరిధిలోకి వస్తే, ఇది మీకు రూ. 46,800 పన్నులను (సెస్‌తో సహా) ఆదా చేస్తుంది. 3 సంవత్సరాల తర్వాత మీ పెట్టుబడి రూ. 2 లక్షలకు పెరిగితే, రూ. 50,000 ఎల్‌టిసిజిపై 10% పన్ను విధించబడుతుంది.

సంభావ్య సంపద సృష్టిని లక్ష్యంగా చేసుకుని పన్నులను ఆదా చేయాలని చూస్తున్న వ్యక్తులకు ఈఎల్ఎస్ఎస్ ఒక అద్భుతమైన పెట్టుబడి ఎంపిక. ఈ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి వాటి నష్టాలు, రాబడిని అర్థం చేసుకోవడం అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఈఎల్ఎస్ఎస్‌పన్ను ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ లాక్-ఇన్ వ్యవధి, సంబంధిత మార్కెట్ నష్టాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా అవసరం. ఈఎల్ఎస్ఎస్ మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్‌తో సరిపోతుందా? అని అర్థం చేసుకోవడానికి నిపుణుడితో సంప్రదించాలని సూచిస్తున్నారు.

## వ్యాపారం

### ఆ మోసాలను అరికట్టేందుకు ట్రాయ్ కీలక చర్యలు..

# వినియోగదారుల భద్రతే ముఖ్యం



పెరిగిన టెక్నాలజీ నేపత్యంలో బ్యాంకింగ్ సేవలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయి. ముఖ్యంగా బ్యాంకు ఖాతాలకు మొబైల్ నెంబర్లు లింక్ కావడం వల్ల మోసాలు బాగా పెరిగాయని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రత్యేక లింక్స్ ద్వారా మోసం చేయడానికి సైబర్ ముష్కరులు కాచుకుని కూర్చొన్నారు. అయితే ఈ మోసాలను అరికట్టేందుకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్)వినియోగదారులకు నిర్దిష్ట రకాల సందేశాలను పంపడాన్ని నిలిపివేయాలని టెలికాం కంపెనీలను ఆదేశించింది. ప్రత్యేకంగా ఏపీకేఫైల్‌లు, యూఆర్ఎల్‌లు, ఓటీటీ లింక్‌లు లేదా బ్లాక్‌లిస్ట్ చేయబడిన కాల్‌బ్యాక్ నంబర్‌లు ఉంటాయి. ఈ కొత్త నిబంధన సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలో మోసాలను అరికట్టేందుకు ట్రాయ్ తీసుకున్న కీలక చర్యల గురించి ఓ సారి తెలుసుకుందాం. ట్రాయ్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ముఖ్యంగా మెసేజ్‌ల ద్వారా మోసపూరిత కార్యకలాపాల నుండి వినియోగదారులను రక్షించడానికి వారి విస్తృత ప్రయత్నాలలో భాగంగా నిపుణులు పేర్కొంటున్నారు. టెలిమార్కెటింగ్ కాల్‌లకు సంబంధించి ట్రాయ్ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. సెప్టెంబర్ 30 నుంచి అన్ని టెలిమార్కెటింగ్ కాల్‌లు తప్పనిసరిగా 30140'తో ప్రారంభమయ్యే నంబర్‌ల నుంచి ప్రారంభం కావాలని స్పష్టం చేసింది. ఇంకా గత వారం, స్పామ్ కాల్‌లలో పాల్గొనే రిజిస్టర్ కాని టెలిమార్కెటర్ల టెలికాం వనరులన్నింటినీ డిస్‌కనెక్ట్ చేయాలని, వాటిని రెండేళ్లపాటు బ్లాక్‌లిస్ట్ చేయాలని టెలికాం కంపెనీలను ట్రాయ్ ఆదేశించింది. ఈ చర్యలు వినియోగదారుల భద్రతను పెంపొందించడంతో పాటు మోసపూరిత సమాచార ప్రసారాల ప్రభావాన్ని తగ్గించడంలో ట్రాయ్‌కు సంబంధించిన నిబద్ధతను ప్రతిబింబిస్తాయని వివరిస్తున్నారు. మెసేజ్ పంపినవారిని గుర్తించే సామర్థ్యాన్ని పెంచడానికి ట్రాయ్ నవంబర్ 1 నుంచి పంపినవారి నుంచి సీవర్ వరకు అన్ని సందేశాల మూలాన్ని గుర్తించడాన్ని తప్పనిసరి చేసింది.టెలికాం కస్టమర్లకు ప్రమోషనల్ కాల్స్, మెసేజ్‌లు పంపే అనధికార టెలిమార్కెటింగ్ కంపెనీలను తగ్గించేందుకు ట్రాయ్ తీసుకున్న చర్యలు ముఖ్యమైనవని నిపుణులు చెబుతున్నారు. ప్రచార కంటెంట్‌ను నిర్వహించడం, వినియోగదారులను రక్షించడం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడానికి ట్రాయ్ నిబంధనల దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని పేర్కొంటున్నారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం ఒక కంపెనీ తన ప్రచార కంటెంట్‌ను తప్పు కేటగిరీ కింద నమోదు చేస్తే అలాంటి కంటెంట్ వెంటనే బ్లాక్‌లిస్ట్ చేస్తారు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు కేఎల్ రాహుల్ గుడ్ బై! సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్.. అసలు ఏమైందంటే?



అంతర్జాతీయ క్రికెట్‌కు కేఎల్ రాహుల్ గుడ్ బై! సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్.. అసలు ఏమైందంటే?

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ అండ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ చాలా కాలం తర్వాత మళ్లీ టీమ్ ఇండియాలో కనిపించాడు. 2024 ఐపీఎల్ సమయంలో గాయపడిన రాహుల్ కోలుకున్న తర్వాత శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో టీమిండియా తరఫున ఆడాడు. కానీ లంకతో జరిగిన సిరీస్‌లో రాహుల్ ప్రదర్శన అంతంత మాత్రమే

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ అండ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ చాలా కాలం తర్వాత మళ్లీ టీమ్ ఇండియాలో కనిపించాడు. 2024 ఐపీఎల్ సమయంలో గాయపడిన రాహుల్ కోలుకున్న తర్వాత శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో టీమిండియా తరఫున ఆడాడు. కానీ లంకతో జరిగిన సిరీస్‌లో రాహుల్ ప్రదర్శన అంతంత మాత్రమే. దీంతో మూడో వన్డే నుంచి రాహుల్‌ను జట్టు నుంచి తప్పించారు. లంకతో సిరీస్‌లో పేలవ ప్రదర్శన కనబరిచిన రాహుల్‌కు మళ్లీ భారత జట్టులో చోటు దక్కాలంటే చాలా కష్టపడాలంటున్నారు క్రికెట్ నిపుణులు. వీటన్నింటి మధ్య, %ఖు% రాహుల్ గురించి సోషల్ మీడియాలో ఒక పుకారు మొదలైంది. కేఎల్ రాహుల్ ఇన్ స్టా గ్రామ్ అకౌంట్ పేరుతో సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చక్కర్లు కొడుతోంది. ఈ పోస్ట్‌లో రాహుల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినట్లు ఉంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, 'చాలా ఆలోచించిన తర్వాత, ప్రొఫెషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాలని నిర్ణయించుకున్నాను.

ఎన్నో ఏళ్లుగా క్రికెట్ నా జీవితంలో ముఖ్యమైన భాగమైనందున ఈ నిర్ణయం అంత సులభం కాదు. నా కెరీర్‌లో నాకు మద్దతుగా నిలిచిన నా కుటుంబం, స్నేహితులు, సహచరులు అభిమానులకు కృతజ్ఞతలు. మైదానంలోనూ, బయటా నేను పొందిన అనుభవాలు జ్ఞాపకాలు నిజంగా వెలకట్టలేనివి. నేను నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వంగా భావిస్తున్నాను. చాలా మంది ప్రతిభావంతులైన దిగ్గజ క్రికెటర్లతో ఆడినందుకు సంతోషంగా ఉంది. ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగమైనందుకు మీ అందరికీ ధన్యవాదాలు' అని ఈ పోస్ట్ లో రాసి ఉంది.

ఓ పోస్ట్‌ను షేర్ చేశాడు . 'ఇవాళ ఒక ప్రకటనతో వస్తున్నాను..వేచి ఉండండి' అని అందులో పేర్కొన్నాడు. అయితే అది అంతర్జాతీయ క్రికెట్ రిటైర్మెంట్ కు సంబంధించినది కాదు. కానీ ఈ పోస్ట్ ను కొందరు నెటిజన్లు వేరేలా ప్రచారం చేస్తున్నారు. రాహుల్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినట్లు సోషల్ మీడియాలో పుకార్లు పుట్టిస్తున్నారు.

రాహుల్ క్రికెట్ కెరీర్ ఇలా..

2014లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కేఎల్ రాహుల్ ఇప్పటివరకు టీమ్ ఇండియా తరఫున 50 టెస్టులు, 77 వన్డేలు, 72 టీ20లు ఆడాడు. ఇందులో రాహుల్ టెస్టుల్లో 2863 పరుగులు, వన్డేల్లో 2851 పరుగులు, టీ20ల్లో 2265 పరుగులు చేశాడు. దీంతో పాటు ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే రాహుల్ ఐపీఎల్ తదుపరి ఎడిషన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఆడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## క్రీడలు

# మళ్లీ చిక్కుల్లో పడిన బంగ్లాదేశ్ స్టార్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్.. ఈసారి మర్డర్ కేసులో ..



షకీబ్ ప్రస్తుతం రావల్పిండిలో టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్ లో అతను 27 ఓవర్లలో 109 పరుగులిచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం, ఢాకా మెట్రోపాలిటన్ పోలీస్ స్టేషన్‌లో షకీబ్‌పై కేసు నమోదైంది. కేసు నమోదు చేసిన వ్యక్తి పేరు రఫీకుల్ ఇస్లాం, అతను ఢాకాలో జరిగిన నిరసనలో మరణించిన వ్యక్తి తండ్రి. షకీబ్ అల్ హసన్ బంగ్లాదేశ్ అవామీ లీగ్ నాయకుడిగా ఉన్నాడు.


బంగ్లాదేశ్ స్టార్ ఆల్ రౌండర్, మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ మళ్లీ చిక్కుల్లో పడ్డాడు. ప్రస్తుతం పాకిస్థాన్‌లోని రావల్పిండిలో టెస్ట్ మ్యాచ్ ఆడుతున్న అతనిపై ఓ హత్యకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో షకీబ్ మాత్రమే కాదు, బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సహా మొత్తం 500 మంది నిందితులుగా ఉన్నారు. షకీబ్ ప్రస్తుతం రావల్పిండిలో టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్ లో అతను 27 ఓవర్లలో 109 పరుగులిచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం, ఢాకా మెట్రోపాలిటన్ పోలీస్ స్టేషన్‌లో షకీబ్‌పై కేసు నమోదైంది. కేసు నమోదు చేసిన వ్యక్తి పేరు రఫీకుల్ ఇస్లాం, అతను ఢాకాలో జరిగిన నిరసనలో మరణించిన వ్యక్తి తండ్రి. షకీబ్ అల్ హసన్ బంగ్లాదేశ్ అవామీ లీగ్ నాయకుడు, అది షేక్ హసీనా పార్టీ. బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు తర్వాత షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. అయితే షేక్ హసీనాతో సన్నిహితంగా ఉన్నందుకే షకీబ్ అల్ హసన్ పై ఇలాంటి కేసులు నమోదవుతున్నాయని తెలుస్తోంది..షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి పారిపోయిన తర్వాత బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ మష్రఫ్ మొర్తజా కూడా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆఆందోళన కారులు అతని ఇంటిపై దాడి చేసి నిప్పంటించారు. ఇప్పుడు షకీబ్ అల్ హసన్‌పై అలాంటి కేసు నమోదైంది. ఇది భవిష్యత్తులో ఈ ఆటగాడికి విపత్తుగా మారుతుంది. పాకిస్థాన్‌తో టెస్టు సిరీస్ ముగిసిన తర్వాత షకీబ్ బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తాడా? రాడా? అన్నది సందేహాస్పదంగా మారింది.

బంగ్లాదేశ్ లో షకీబ్ నివాసం ఖుల్నాలో ఉంది. అయితే ప్రస్తుతం అతని భార్య, పిల్లలు అమెరికాలో ఉంటున్నారు. బంగ్లాదేశ్ పరిస్థితి చూస్తుంటే ఈ ఆటగాడు పాకిస్థాన్ నుంచి నేరుగా అమెరికా వెళ్లనున్నాడని తెలుస్తోంది.

జనశక్తి

శనివారం
ఆగష్టు 24, 2024

# ఒకేసారి అగ్ర హీరోలతో పోటీకి దిగిన అలియా



బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్న నటి అలియా భట్. ఈ బ్యూటీ గత ఏడాది రణవీర్ సింగ్ కి జోడీగా రాకీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ సినిమాతో హిందీలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. తరువాత హార్ట్ ఆఫ్ స్టోన్ అనే హాలీవుడ్ మూవీలో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో అలియా భట్ నటించింది. ఈ మూవీ పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. సెంట్రిక్ మూవీ తో ప్రేక్షకుల ముందుకి రావడానికి రెడీ అవుతోంది. ఈ సినిమా రిలీజ్ టైం ఇప్పుడు సంచలనంగా మారింది. అక్టోబర్ 10న జిగ్రా సినిమా థియేటర్స్ లోకి రాబోతోంది. ఇదే డేట్ కి కోలీవుడ్ నుంచి రెండు పాన్ ఇండియా సినిమాలు థియేటర్స్ లోకి రాబోతున్నాయి. స్టార్ హీరో సూర్య హీరోగా శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న కంగువా మూవీ అక్టోబర్ 10న రిలీజ్ కాబోతోంది. పూర్వ జన్మల నేపథ్యంలో హైవోల్టేజ్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చిన కంగువా ట్రైలర్ కి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. బాబీ డియోల్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్నాడు. కచ్చితంగా ఈ సినిమా హిందీ బాక్సాఫీస్ ని కూడా షేక్ చేస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. దీంతో పాటుగా సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా టీజే జ్ఞాన్ వేల్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న వేట్టయాన్ సినిమా కూడా అక్టోబర్ 10న రిలీజ్ కాబోతోంది. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, ఫాహద్ ఫాజిల్, రానా దగ్గుబాటి లాంటి స్టార్ యాక్టర్స్ కీలక పాత్రలలో నటించారు. జైలర్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత రజినీకాంత్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో వేట్టయాన్ పైన ఎక్స్ పెక్టేషన్స్ ఎక్కువగానే ఉన్నాయి. ఈ రెండు పెద్ద సినిమాలకి పోటీగా అలియాభట్ జిగ్రా థియేటర్స్ లోకి వస్తోంది. ఈ రెండింటికి ఉన్న హైప్ తో పోల్చుకుంటే జిగ్రా చాలా చిన్న సినిమా. అయిన కూడా కూడా సినిమా స్త్రీ2 తరహాలో సూపర్ హిట్ అవుతుందనే కాన్ఫిడెన్స్ తో చిత్ర యూనిట్ ఉంది. ఆగష్టు 15న రిలీజ్ అయిన స్త్రీ2 మూవీ అక్షయ్ కుమార్ ఖేల్ ఖేల్ మే, జాన్ అబ్రహం వేదా సినిమాలతో పోటీ పడుతూ థియేటర్స్ లోకి వచ్చింది. అయిన కూడా ఆ రెండింటిని బీట్ చేస్తూ బాక్సాఫీస్ ముందు సక్సెస్ ని ఈ చిత్రం అందుకుంది. స్త్రీ2 తరహాలోనే జిగార కూడా బ్లాక్ బస్టర్ అవుతుందా అనేది వేచి చూడాలి.

# బ్లాక్‌లో మెరిసి పోతున్న చిన్నారి పెళ్లి కూతురు



హిందీ సీరియల్స్ ద్వారా బాల నటిగా ప్రేక్షకులకు పరిచయం అయిన అవికా గోర్ ప్రస్తుతం హీరోయిన్ గా సినిమాలు చేస్తూ వస్తోంది. హిందీ సీరియల్స్ ను తెలుగు లో డబ్ చేయడం ద్వారా అవికా గోర్ చాలా సంవత్సరాలుగా తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలు. ముఖ్యంగా బాలిక వధు సీరియల్ ను చిన్నారి పెళ్లి కూతురు గా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం జరిగింది. ఆ సీరియల్ ద్వారానే అవికా గోర్ తెలుగు ప్రేక్షకులకు దగ్గర అయ్యింది. ఆ క్రేజ్ కారణంగానే ఉయ్యాల జంపాల సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే హీరోయిన్ గా మంచి గుర్తింపు దక్కించుకోవడం ద్వారా అవికా గోర్ కి వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే అవికా కొన్ని తప్పుడు ఎంపికల వల్ల నష్ట పోయింది. వరుసగా హిట్స్ పడుతున్న సమయంలో అనూహ్యంగా ఈమె తీసుకున్న నిర్ణయం విమర్శల పాలు అయ్యింది. ముఖ్యంగా హీరోయిన్ గా కొన్ని సినిమాలు చేయకుంటే బాగుండు అని తాను కూడా స్వయంగా అనుకుని ఉంటుంది. ఆ సినిమాల వల్ల ఆఫర్లు తగ్గి పోయాయి అనే వారు కూడా లేక పోలేదు. అందుకే ఇప్పుడు ఆచి తూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. మరో మెలోడీ సాంగ్ కెరీర్ ఆరంభంలో కాస్త బొద్దుగా, బరువు ఎక్కువగా కనిపించిన అవికా గోర్ ఈ మధ్య కాలంలో మాత్రం చాలా సన్నగా నాజూకుగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఇటీవల ఈమె కొత్త లుక్ చూసి చాలా మంది సర్‌ప్రైజ్ అవుతున్నారు. సన్నబడ్డ తర్వాత మరింత అందంగా అవికా కనిపిస్తోందని నెటిజన్స్ తో పాటు మీడియా సర్కిల్స్ లోనూ ప్రచారం జరుగుతోంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం అయినప్పటికీ దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఇన్ స్టా లో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బ్లాక్ డ్రెస్ లో మెరిసి పోతుంది. నెటిజన్స్ ఈ ఫోటోలకు తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఈ డ్రెస్ ను డిజైన్ చేసిన డిజైనర్ కి కృతజ్ఞతలు చెబుతూ ఈ ఫోటోలతో పాటు కామెంట్ చేసింది. అవికా గోర్ ప్రస్తుతానికి ఒక తెలుగు సినిమా తో పాటు మరో రెండు ఇతర భాషల సినిమాల్లో నటిస్తోందని తెలుస్తోంది. వాటికి సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ముందు ముందు అవికా ఇదే అందం తో మరిన్ని ఆఫర్లు దక్కించుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# స్త్రీ2.. కల్కి లెక్కను కూడా దాటేసింది..



ఈ ఏడాది ప్రథమార్థంలో హిందీ చిత్రపరిశ్రమకి చెప్పుకోదగ్గ సక్సెస్ లు రాలేదు. స్టార్ హీరోల నుంచి వచ్చిన సినిమాలు కూడా డిజాస్టర్ అయ్యాయి. చిన్న సినిమాలు పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న కూడా భారీ కలెక్షన్స్ ని రాబట్టలేదు. అయితే ద్వితీయార్థంలో కల్కి 2898ఏడీ సినిమాతో హిందీ పరిశ్రమకి కొంత ఊరట లభించింది. హిందీ డబ్బింగ్ మూవీగా రిలీజ్ అయిన ఈ సినిమా ఏకంగా 293 కోట్ల కలెక్షన్స్ ని నార్త్ ఇండియాలో వసూళ్లు చేసింది. అయితే హిందీలో శ్రద్ధా కపూర్, రాజ్ కుమార్ రావు ప్రధాన పాత్రలలో తెరకెక్కి ఆగష్టు 15న ప్రేక్షకుల ముందుకొచ్చిన స్త్రీ2 మూవీ మాత్రం మరల బాలీవుడ్ కి జీవం పోసేలా కనిపిస్తోంది. గత ఏడాది బాలీవుడ్ బాక్సాఫీస్ ని షారుఖ్ ఖాన్ తన పఠాన్, జవాన్, డంకీ సినిమాలతో కాస్త సేవ్ చేశాడు. ఈ ఏడాది స్త్రీ2 మూవీ హిందీ పరిశ్రమకి ఊపిరి పోసింది. ఈ సినిమా సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకొని భారీ కలెక్షన్స్ తో దూసుకుపోతోంది. హిందీలో హైయెస్ట్ కలెక్షన్స్ చిత్రంగా ఇప్పటి వరకు ఉన్న కల్కి 2898ఏడీ రికార్డ్ ని స్త్రీ2 మూవీ 8 రోజుల్లోనే బ్రేక్ చేసింది. ఈ సినిమా మొదటి వారంలో ఏకంగా 289 కోట్ల కలెక్షన్స్ ని అందుకున్నట్లు చిత్ర యూనిట్ అఫీషియల్ గా ప్రకటించింది. ఎనిమిదో రోజు కలెక్షన్స్ తో ఈ చిత్రం 300 కోట్ల మార్క్ ని దాటేసింది. శని, ఆదివారాలతో పాటు సోమవారం కృష్ణాష్టమి ఫెస్టివల్ కూడా నెక్స్ట్ స్త్రీ2 సినిమాకి కలిసొచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో స్త్రీ2 మూవీ 500-600 కోట్ల వరకు కలెక్షన్స్ ని లాంగ్ రన్ లో అందుకునే ఛాన్స్ ఉందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. 50 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ రికార్డ్ స్థాయిలో ప్రాఫిట్ ని నిర్మాతకి అందించేలా ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు. స్త్రీ మూవీ లాంగ్ రన్ లో 180o కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకుంటే దానికి సీక్వెల్ గా వచ్చిన మూవీ మొదటి 8 రోజుల్లోనే 300 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకోవడం విశేషం. ఈ ఏడాది బాలీవుడ్ హైయెస్ట్ కలెక్షన్స్ సినిమాల జాబితాలో స్త్రీ2 మూవీ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా సక్సెస్ కావడంతో స్త్రీ పార్ట్ 3 మూవీకి కూడా నిర్మాతలు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# శ్రీలీల స్వీయ నియంత్రణ...!



రాఘవేంద్రరావు కొత్త పెళ్లి సందడి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. ఆ సినిమా నిరాశ పరిచిన కూడా హీరోయిన్ గా అందరి దృష్టిని ఆకర్షించింది. మొదటి సినిమాతో ఫ్లాప్ అవ్వడంతో శ్రీలీల కెరీర్ గురించి కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. కానీ శ్రీలీల మాత్రం వచ్చిన అవకాశాలను చేసుకుంటూ వెళ్ళింది. రవితేజ తో చేసిన ధమాకా సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆ సినిమాలోని మాస్ డాన్స్ తో శ్రీలీల మాస్ ఆడియన్స్ దృష్టిన ఆకర్షించి, వారికి ఫేవరెట్ గా మారింది. ధమాకా వల్ల వరుస ఆఫర్లు వచ్చాయి. ధమాకా హిట్ తర్వాత శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసే అవకాశం దక్కించుకుంది. ఆమె కూడా కథ ల విషయంలో పట్టింపు లేకుండా, దర్శకుడు, హీరో ఎవరు అనే విషయాన్ని పరిగణలోకి తీసుకుని సినిమాలు చేయడం మొదలు పెట్టింది. అయితే కొన్ని సినిమాలు నిరాశ పరచడంతో పాటు, కొన్ని సినిమాలు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాయి. దాంతో శ్రీలీల కొత్త సినిమాల ఎంపిక విషయంలో కాస్త జాగ్రత్త పాటించాలనే నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అందులో భాగంగానే ఈ మధ్య కాలంలో తన వద్దకు వచ్చిన కొన్ని ఆఫర్లను సున్నితంగా తిరస్కరించిందట.ప్రస్తుతం తెలుగు లో రెండు సినిమాలు, తమిళ్ లో ఒక సినిమాను చేస్తున్న శ్రీలీల బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతుందని సమాచారం అందుతోంది. హిందీ లో సిద్ధార్థ్ మల్హోత్ర కు జోడీగా సినిమాను చేయబోతుంది. ఆ సినిమాను అక్టోబర్ లో ప్రారంభించబోతున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు మిట్టి సినిమా లో కూడా శ్రీలీల నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. ఆ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఇప్పటికే ముగింపు దశకు చేరుకుంది. ఇక తెలుగు లో ఈమె నటిస్తున్న సినిమాలు కూడా వివిధ దశల్లో ఉన్నాయి.ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు వస్తున్నప్పటికీ శ్రీలీల స్వీయ నియంత్రణ పాటిస్తున్నట్లుగా తెలుస్తోంది. నటిగా ఎక్కువ సినిమాలు చేయడం కంటే కూడా మంచి సినిమాలు మంచి పాత్రలు చేయాలి అనే ఉద్దేశ్యంతో ఈ అమ్మడు ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఇటీవల వచ్చిన స్టార్ హీరో సినిమాలోని ఐటెం సాంగ్ ఆఫర్ ను కూడా సున్నితంగా తిరస్కరించిందట. ముందు ముందు పెద్ద హీరోల సినిమాల్లో మంచి పాత్రలతో శ్రీలీల రావాలని ఆశ పడుతోంది. మరి అది ఎంతవరకు సాధ్యం, స్వీయ నియంత్రణ వల్ల శ్రీలీల కెరీర్ కి ఎంత ప్లస్ అవుతుంది అనేది చూడాలి.

# మిరాయ్ తేజ సజ్జా.. ప్రమాదంలో ఇలా..

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా సక్సెస్‌ను అందుకున్న యంగ్ హీరో తేజ సజ్జా ఇప్పుడు మరో భారీ పాన్ ఇండియా చిత్రం మిరాయ్ తో రెడీ అవుతున్నాడు. హనుమాన్ లో సరికొత్తగా కనిపించిన తేజ ఇప్పుడు ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో సూపర్ యోధా పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ గట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు, అలాగే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ పోస్టర్‌లో తేజ సజ్జా ఒక ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నప్పటికీ తనను తాను రక్షించుకుంటూ జ్వలించే ఇనుప రాడ్ ను పట్టుకుని కనిపిస్తున్నారు. వాయు వేగంతో వస్తున్న వస్తువుల నుండి కాపాడుకుంటున్న ఈ సన్నివేశం తేజ పాత్ర ధైర్యాన్ని హైలైట్ చేస్తుంది. పోస్టర్‌లో కనిపిస్తున్న పాత ఆలయం కూడా మిస్టరీ తో కూడిన ప్రదేశాన్ని సూచిస్తోంది. ఈ పోస్టర్ యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారికి గొప్ప అనుభూతిని ఇస్తుందని, అలాగే సాధారణ ప్రేక్షకులకు కూడా సినిమాపై ఆసక్తిని పెంచుతుందని చెప్పవచ్చు. తేజ సజ్జా ఈ సినిమాకోసం ఎంత శ్రమిస్తున్నారో, ఈ పోస్టర్ చూస్తే అర్థమవుతుంది. దర్శకుడు కార్తీక్ గట్టమనేని ప్రతిష్టాత్మకంగా క్రియేట్ చేస్తున్న కొత్త ప్రపంచం ఈ పోస్టర్ ద్వారా మరింత హైలెట్ అయ్యింది. ఈ పాన్ ఇండియా చిత్రం ఏకంగా 8 భాషల్లో విడుదల కాబోతున్నట్లు మేకర్స్ ఇదివరకే తెలిపారు. 2025 ఏప్రిల్ 18న సమ్మర్ స్పెషల్ గా 2%ణ% మరియు 3%ణ% ఫార్మాట్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇకపోతే, తేజ సజ్జా మరియు మనోజ్ మంచు క్యారెక్టర్లను పరిచయం చేస్తూ విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ ను అందుకున్నాయి.ఇప్పుడు ఈ న్యూ పోస్టర్ సినిమా పట్ల మరింత ఆసక్తిని




కలిగిస్తుంది. కార్తీక్ గట్టమనేని డైరెక్టర్ గానే కాకుండా సినిమాటోగ్రఫీ తోపాటు స్క్రీన్ ప్లే కూడా అందించారు. డైలాగ్స్ మణిబాబు కరణం అందించారు. గౌర హరి సంగీతాన్ని అందిస్తుండగా, ఆర్ట్ డైరెక్టర్ శ్రీ నాగేంద్ర తంగాల ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నారు.

Printed published and owned by LANDE BHASKER .Printed at Karuna Sree publicationsH.no .3-135/24,Chityal Village,Tadwai Mandal, Telangana. And published from H.no.3-135/24, Chityal Village, Tadwai Mandal,Telangana.Editor - LANDE BHASKER.RNI Title code No: TELTEL12317. PHONE NO: 9542559271 E-MAIL ID: bhaskerlande20@gmail.com